



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ






సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ మంగళవారం 18, మార్చి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-





# అనకాపల్లిపై అణు రాబంధు..

**తెరమీదకు 2000 ఎకరాల భూ సేకరణం**

- మరో కొవ్వాడ కథ ఖాయం
- రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం తాయిలం
- ఇప్పటికే పరవాడతో సతమతం
- అణు విద్యుత్తే ఎందుకు?
- సౌరశక్తితో సాధించలేమా?
- మేధావి వర్గంలో తీవ్ర వ్యతిరేకత

అనకాపల్లి బెల్లం.. మధురాతి మధురం. ఈ బెల్లం ముక్క నోట్లో పడితే ఔరా అని జిహ్వాలూరాల్సిందే. ఇదేం ఖర్మమో.. సాధారణంగా బెల్లం చుట్టూ ఈగలు వాలుతాయి. పోనీలే అని వదిలేసినందుకు.. తాజాగా అనకాపల్లి జనాన్ని పీక్కుతినేందుకు కాలుష్య గద్దలు వాలిపోతున్నాయి. ఇప్పటికే పరవాడలో చేదుమాత్రల తయారీ కేంద్రాలు వెలిసి.. వీలుచిక్కినప్పుడల్లా జనాన్ని చంపేస్తున్నాయి. పరవాడ అంటే.. ప్రాణాలు తోడే పారిశ్రామికవాడగా జనం గుండెలు బాదుకునే స్థితి. కానీ తాజాగా అనకాపల్లిని ధ్వసం చేయటానికి మరో రాబంధు రెక్కలు రెపరెపలాడిస్తోంది. 2000 ఎకరాల్లో అణు ధార్మిక కేంద్రం రూపంలో వాలిపోతోంది. అనకాపల్లి న్యూక్లియర్ పవర్ ప్లాంట్ పేరిట భూసేకరణకు కేంద్ర ప్రభుత్వం తెగ ఉబలాట పడుతోంది. తాయిలాలతో రాష్ట్ర ప్రభుత్వానికి ఎరలు వేస్తోంది. శ్రీకాకుళం కొవ్వాడ జనం గతే అనకాపల్లికి దాపరిస్తోందని.. దయచేసి ఈ ప్లాన్ కు అంగీకరించవద్దని మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ ఈఏఎస్ శర్మ మొత్తుకొంటున్నారు. ఔను.. అణుధార్మిక విద్యుత్తు కేంద్రంతో భారత దేశంలో వెలుగుల పూల వాన కురుస్తుంది కదా.. ఇదే జరిగితే దేశం అభివృద్ధిలో అతివేగంగా దూసుకుపోతుంటే.. ఈ శాపనార్థాలేంటీ? అనే ప్రశ్నలు సర్వసాధారణం. కానీ అణుధార్మిక విద్యుత్తు కేంద్రం ఏర్పడితే.. అనకాపల్లి జనం బతుకు బహూ హీనం అని మేధావి వర్గం హెచ్చరిస్తోంది.

ఎడిటర్ డా॥.అనిల్ కుమార్

## చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెడదాం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



అక్షర విజేత,హైదరాబాద్:

తెలుగు రాష్ట్రాల్లో ఒకే పేరుపై యూనివర్సిటీలు, సంస్థలు ఉంటే పరిపాలనా పరమైన సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశముందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దాన్ని పరిష్కరించేందుకే రాష్ట్రంలోని యూనివర్సిటీలు, సంస్థలకు తెలంగాణకు సంబంధించిన పేర్లు పెడుతున్నామని చెప్పారు. పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీ చట్ట సవరణ బిల్లును నేడు అసెంబ్లీలో మంత్రి దామోదర రాజనర్సింహ ప్రవేశపెట్టారు.

-మిగతా2లో

## సంపద సృష్టించే జ్ఞానం లేని సీఎం రేవంత్ రెడ్డి



- 70 వేల కోట్లు లోటు అని సీఎం ఒప్పుకున్నారు
- రేవంత్ నీతి సూత్రాలపై కేటీఆర్ ఎద్దేవా
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

వివరాలు 2లో..



## మణిపూర్ హింసాకాండ.. ఆ కేసులన్నింటినీ గువహటిలోనే విచారించాలి

**సుప్రీంకోర్టు స్పష్టం**

వివరాలు 2లో..

## విదేశీ విద్యా పథకంలో.. 1913 మంది విద్యార్థులకు లబ్ధి



అక్షర విజేత,హైదరాబాద్:

విదేశీ విద్యా పథకం కింద 1913 మంది విద్యార్థులు చదువుతున్నారని ఈ పథకానికి గత బకాయిలతో కలిసి రూ.167 కోట్లు చెల్లించామని మంత్రి సీతక్క చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 210 మంది ఎస్సీలు, 100 మంది ఎస్టీలు, 300 మంది బీసీ, 500 మంది మైనార్టీ విద్యార్థులు ఎంపిక అయ్యారని వెల్లడించారు. విదేశీ విద్యా పథకం కింద మొత్తం 1,110 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇవాళ శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడిన సీతక్క.. విదేశీ విద్యా పథకాన్ని రాజకీయం చేయాలనేది బీఆర్ఎస్ సభ్యుడు గంగుల కమలాకర్ తపన అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడే నాటికి పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్ బకాయిలు రూ. 4332 కోట్లు ఉన్నాయన్నారు.

-మిగతా2లో



## పాక్‌కు మరో జలాంతర్గామిని ఇచ్చిన చైనా

అక్షర విజేత,హైదరాబాద్:

తమ మిత్రదేశం పాకిస్థాన్‌కు చైనా మరో జలాంతర్గామిని అందించింది. 5 బిలియన్ డాలర్ల ఒప్పందంలో భాగంగా మొత్తం 8 హ్యాంగర్ క్లాస్ సబ్‌మెరైన్లను ఇస్లామాబాద్‌కు బీజింగ్ ఇవ్వాల్సి ఉండగా గతంలో ఒకటి ఇచ్చేసింది. ఈ రెండూ కాక అత్యాధునిక ఫ్రిగేట్ నౌకలు నాలుగింటిని కూడా సమకూర్చింది. అరేబియా సముద్రంలో భారత్‌ను అడ్డుకునేందుకు పాక్‌ను వాడుకోవాలనేది చైనా వ్యూహంగా కనిపిస్తోంది. అందుకే పాక్ నేవీని బలోపేతం చేస్తోంది.



## తిరుమల శ్రీవారి ఆర్జితసేవా టికెట్ల విడుదల

అక్షర విజేత,తిరుమల

తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవల జూన్ నెల కోటాను ఈ నెల 18న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్ల లక్కీ డిప్ రిజిస్ట్రేషన్ కోసం మార్చి 18 నుండి 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు.లక్కీ డిప్ ద్వారా ఈ టికెట్లు పొందిన భక్తులు మార్చి 20 నుండి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లిస్తే వారికి టికెట్లు మంజూరవుతాయి.

**మార్చి 21న ఆర్జిత సేవా టికెట్ల విడుదల**

కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవా టికెట్ల జూన్ నెల కోటాను మార్చి 21న ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు.

-మిగతా2లో



## ముఖ్యమంత్రి రేవంత్‌తో పీపుల్స్ స్టార్ భేటి

అక్షర విజేత,హైదరాబాద్:

సీఎం రేవంత్‌రెడ్డిని ప్రముఖ సినీ నటుడు, పీపుల్స్ స్టార్ ఆర్.నారాయణమూర్తి కలిశారు. నేటి ఉదయం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆర్.నారాయణమూర్తిని సీఎం శాలువాతో సన్మానించారు.వచ్చే నెలలో గద్దర్ పేరు మీద తెలంగాణ సినీ అవార్డులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. గద్దర్ అవార్డుల విధి విధానాలు, నియమ నిబంధనలు, లోగో రూపొందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలో ఆర్.నారాయణమూర్తి సలహాదారుగా ఉన్నారు. దీనిపై వారిద్దరూ చర్చలు జరిపారు..

# చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెడదాం

అనంతరం తెలుగు (పోట్టి శ్రీరాములు) యూనివర్సిటీ పేరు మార్పుపై అసెంబ్లీలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములుకు బదులు సురవరం ప్రతాప రెడ్డి పేరును పెట్టబోతున్నట్లుగా ప్రకటించారు. సురవరం ప్రతాప రెడ్డి పేరును ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రతిపాదన చేశారని సభ లో వెల్లడించారు.

**చల్లపల్లి టెర్మినల్ కు పొట్టి శ్రీరామలు పేరు ..**

చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదిస్తున్నట్లు చెప్పారు.

తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అనేక యూనివర్సిటీలకు పేర్లు మార్చుకున్నాం. పరిపాలనా సౌలభ్యం కోసమే కొన్ని వర్సిటీలకు ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, పీవీ నరసింహారావు, కాళోజీ నారాయణరావు పేర్లు పెట్టుకున్నాం. అదే ఒరవడిలో పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెడుతున్నాం. తెలంగాణ సమాజానికి ఆయన ఎంతో సేవ చేశారు. గోల్కొండ పత్రికను సురవరం నడిపారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాడారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్చడం ఎవరికీ వ్యతిరేకం కాదని అన్నారు%ౌ

**రోశయ్య పట్ల, ఆర్యవైశ్యల పట్ల అపార గౌరవం ఉంది.**

దివంగత మాజీ సీఎం రోశయ్య, ఆర్యవైశ్య సమాజం పట్ల ప్రభుత్వానికి అపారమైన గౌరవం, నమ్మకం, విశ్వాసం ఉంది. కులం, మతం పేరుతో రాజకీయ ప్రయోజనాలు పొందాలనుకోవడం సరికాదు. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టాలని కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కు లేఖ రాస్తా. దేశం కోసం ఆయన చేసిన త్యాగాలను గుర్తుచేసుకుందాం. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకురావాలని కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ను కోరుతున్నానని చెప్పారు.

**నేచర్ క్యూర్ ఆస్పత్రికి రోశయ్య పేరు**

బల్కంపేట్‌లో నేచర్ క్యూర్ ఆస్పత్రికి రోశయ్య పేరు పెడతామని రేవంత్ ప్రకటించారు. ఆయన సుదీర్ఘ అనుభవం గల నేత. గవర్నర్‌గా, సీఎంగా ఎన్నో సేవలందించారు. నేచర్‌క్యూర్ ఆస్పత్రి సమీపంలో రోశయ్య విగ్రహం నెలకొల్పి అధికారికంగా జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తాం అని సీఎం ప్రకటించారు.

**పేరు మార్పును వ్యతిరేకించిన బిజెపి**

ఇక పేరు మార్పును బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి వ్యతిరేకించారు. అసలు పొట్టి శ్రీరాములు పేరు ఎందుకు మార్చాల్సి వస్తుందని ప్రశ్నించారు. ఉస్మానియా యూనివర్సిటీ కి సురవరం ప్రతాప రెడ్డి పేరును పెట్టాలంటూ ప్రభుత్వానికి సంచలన ప్రతిపాదన చేశారు. తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరు మార్చడం అవివేకమైన చర్య అని అన్నారు. పొట్టి శ్రీరాములు ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితమైన వ్యక్తి కాదని, దళితుల కోసం అనునిత్యం పోరాటం చేసిన వ్యక్తి అని మహేశ్వర్ రెడ్డి కామెంట్ చేశారు. అనంతరం తెలుగు వర్శిటి పేరు మార్పు చేసే బిల్లుకు సభ ఆమోదం తెలిపింది.

**సభలో ఎస్సీ వర్గీకరణ,బిసి రిజర్వేషన్ బిల్లులు ..**

స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల బిల్లును మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ వర్గీకరణ బిల్లు ను మంత్రి దామోదర రాజనరసింహ ప్రవేశపెట్టారు.. దీనిపై ప్రస్తుతం సభలో చర్చ కొనసాగుతున్నది.

# విదేశీ విద్యా పథకంలో.. 1913 మంది విద్యార్ధులకు లబ్ధి

ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా ప్రభుత్వంలో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మెటిక్ చార్జీలు 212 శాతం పెంచామన్నారు. విద్యార్థుల దేశ మానవ వనరులు అని అందుకే మా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని చెప్పారు. కలుషిత ఆహారంపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఐఏఎస్ ఆఫీసర్లు, మంత్రులు, ఎమ్మెల్యేలు హాస్టల్స్ బస చేస్తున్నారని చెప్పారు. మంచి విద్యతో పాటు పౌష్టికాహారం అందించేందుకు కృషి చేస్తున్నామని ఇందుకోసం నాలుగు నెలల కాలంలోనే రూ.499 కోట్లకుపైగా ఖర్చు చేశామన్నారు.

**ఆ విషయం తొక్కిపెట్టారు రాజకీయం చేయొద్దు!**

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తం అయిపోయిందని బీఆర్ఎస్ సభ్యుడు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. ఇప్పటి వరకు 83 మంది గురుకుల విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. ఫుడ్ పాయిజనింగ్ , పాము కాట్లతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సభ దృష్టి తీసుకొచ్చారు. దుబ్బాక నియోకవర్గంలోని బీసీ హాస్టల్‌లో ఆరో తరగతి విద్యార్థి ఆత్మహత్యాయత్నం చేశాడని తెలిపారు. రెండు రోజుల నుంచి ఆ విద్యార్థి కోమాలోనే ఉన్నాడని పేర్కొన్నారు. ఈ వార్త ఎక్కడా బయటకు రాకుండా ప్రభుత్వం తొక్కిపెట్టిందని ప్రభాకర్ రెడ్డి సభలో ప్రభాకర్ రెడ్డి ఫైర్ అయ్యారు.

**ఆ విషయంపై రాజకీయం చేయొద్దు.. మంత్రి సీతక్క**

విద్యార్థి ఆత్మహత్యాయత్నంపై మంత్రి సీతక్క కౌంటర్ ఇచ్చారు. వ్యక్తిగత కారణాలతోనే విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడని.. అది ప్రభుత్వానికి ఆపాదించొద్దని మండిపడ్డారు. ఆత్యహత్యాయత్నానికి పాల్పడిన విద్యార్థికి నీలోఫర్ ఆసుపత్రి లో వైద్యులు చికిత్స అందజేస్తున్నారని తెలిపారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో మొత్తం 114 మంది గురుకుల విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని.. ఆ విషయంలో బీఆర్ఎస్ పెద్దలు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. విద్యార్థి ఆత్మహత్యకు తొక్కి పెట్టాల్సిన అవసరం ప్రభుత్వానికి లేనే లేదని అన్నారు. దుబ్బాక హాస్టల్ విద్యార్థి ఘటనలో నివేదికను తెప్పించుకుని సమగ్ర విచారణ జరిపిస్తామని మంత్రి సీతక్క కౌంటర్ ఇచ్చారు.

# సంపద సృష్టించే జ్ఞానం లేని సీఎం రేవంత్ రెడ్డి

**అక్షర విజేత,హైదరాబాద్:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో దూకిన గోడలు.. సాగర్ సొసైటీలో లీలలు చెప్పమంటే చెబుతాను అంటే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. రాష్ట్ర బడ్జెట్ గురించి చెప్పమంటే.. ఢిల్లీకి పంపే మూటల లెక్కలు సీఎం చెప్తున్నాడని, ఖర్గే, రాహుల్, ప్రియాంకగాంధీ, కేసీ వేణుగోపాల్ కు డబ్బులు పంపే పనిలో రేవంత్ రెడ్డి ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. సోమవారం అసెంబ్లీ ఆవరణలో మీడియాతో చిట్‌చాట్‌లో పలు విషయాలపై కామెంట్ చేశారు. బీజేపీ, కాంగ్రెస్ నేతల రహస్య సమావేశాలపై రాజసింగ్ చేసిన కామెంట్స్‌ను ఎందుకు ఖండించడం లేదని ప్రశ్నించారు. రాజాసింగ్ ను సస్పెండ్ చేసే దమ్ము బీజేపీకి ఉందా? అమెరికాలో ఉన్నవాడు కామెంట్ పెడితే.. ఎలా శిక్షిస్తారు? రేవంత్ చెప్పాలని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఎక్కడెక్కడ గోడలు దూకుతాడో తమకు తెలువదా?.. సాగర్ సొసైటీలో ఎంత సమయం గడిపేవాడో కూడా తెలుసు అని, ఇప్పటకీ సెల్ఫ్ డ్రైవింగ్ చేసుకుంటూ.. ఉదయ 5కే మైహోం బూజాకు రేవంత్ రెడ్డి వెళ్తున్నారని చెప్పారు. బీజేపీ నేతల బాగోతాలు కూడా తన దగ్గర ఉన్నాయని, పదేళ్లు అధికారంలో ఉన్న తమకు ఎవరు ఏంటో అన్నీ తెలుసునని అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో ఆందోళన అవుతుంటే.. రాహుల్ గాంధీ ఎందుకు స్పందించటం లేదు అని ప్రశ్నించారు.

**70 వేల కోట్లు లోటు అని సీఎం ఒప్పుకున్నారు**

కటీఆర్ మాట్లాడుతూ రూ.70 వేల కోట్ల లోటు ఉంది అని సీఎం ఒప్పుకున్నారన్నారు. బడ్జెట్ ముందే ఇలా లీక్ చేస్తారా.. సంపద సృష్టించే జ్ఞానం లేదని విమర్శించారు. ఈ సంవత్సరం మొత్తం నెగటివ్ పాలిటిక్స్ చేశారని, ఇప్పుడు కోవిడ్ లాంటిది ఏమైనా ఉందా? సీఎం అప్రూవర్ గా మారి నేర అంగీకారం చేశారని అన్నారు. ఇప్పుడు ప్రజలు ఆలోచించాలన్నారు. కేసీఆర్ మీద ఉన్న కోపంతో పంటలు ఎండబెట్టారని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నం అవడానికి సీఎం వైఖరే కారణమని మండిపడ్డారు. కేంద్రం సఖ్యతతో సాధిస్తాను అన్నావ్.. ఏమి సాధించావ్ అని ప్రశ్నించారు. 2014 లో ప్రజలు ఆలోచించి కేసీఆర్ ను గెలిపించారు కాబట్టే ఈ పదేళ్లలో పునాదులు గట్టిగా పడింది. ఇంత మంచి పునాది ఉన్నాఈ కాంగ్రెస్ ఘోరంగా విఫలమయిందని, ముఖ్యమంత్రి గాసిప్స్ మానేసి గవర్నెన్స్ మీద సోయి పెట్టాలని సూచించారు. తాను చెప్పాలంటే చాలా చెప్తా. ఢిల్లీ లో దూకిన గోడలు, సాగర్ సొసైటీ లీలలు అన్ని తనకు తెలుసునని అన్నారు. అవసరం వచ్చినప్పుడు బయట పెడతాను అంటూ సీఎం రేవంత్ పై విరుచుకుపడ్డారు.

**రేవంత్ నీతి సూత్రాలపై కేటీఆర్ ఎద్దేవా**

తన మీద 15 కేసులు పెట్టిన రేవంత్ రెడ్డికు ప్రజాసామ్య విలువలు ఈ రోజు గుర్తుకు వచ్చాయా రేవంత్ కు ఈ రోజు కుటుంబం గుర్తుకు వచ్చిందా? తమపై దారుణమైన, అసహ్యకరమైన అరోపణలు, మాటలు మాట్లాడినప్పుడు తమ కుటుంబాలు, ఫ్యామిలీలు లేవా? అని కేటీఆర్ ప్రశ్నించారు. తమకు సంబంధాలు అంటగట్టినప్పుడు, తమ పిల్లల్ని రాజకీయాల్లోకి లాగిన రోజు మీకు విలువలు లేవా?, ఈ రోజు ముఖ్యమంత్రి తన పిల్లలు, భార్య గురించి మాట్లాడుతున్నారు, మరి ఆ రోజు తమ కుటుంబాలు ఉండేవి కదా?, ఇదేనా జర్నలిస్టులకు రేవంత్ రెడ్డి ఇచ్చే గౌరవం?, నీతో కలిసి వచ్చినప్పుడు నీ మాటలు చెప్పినప్పుడు యూట్యూబర్లంతా జర్నలిస్టులుగా కనిపించారని. ఇవాళ మిమ్మల్ని విమర్శిస్తే జర్నలిస్టులు కారా? అని ప్రశ్నించారు. ఒకప్పుడు జర్నలిస్టుగా పనిచేసిన వాళ్లు ఇప్పుడు ప్రభుత్వ వైఫల్యాలను యూట్యూబ్‌లో ఎండగడుతుంటే వాళ్లని జర్నలిస్టులు కాదంటున్నారని ఎద్దేవా చేశారు. జర్నలిస్టులను జర్నలిస్టులు కాదంటూ రేవంత్ రెడ్డి అడ్డగోలుగా మాట్లాడటం హాస్యాస్పదమని అన్నారు. జర్నలిస్టుల బట్టలు విప్పిస్తా అని రేవంత్ రెడ్డి అన్నప్పుడు ఎవరూ మాట్లాడటం లేదని, ఇదేనా జర్నలిస్టులకు రేవంత్ రెడ్డి ఇచ్చే గౌరవం? విలువలని అసెంబ్లీలో చిలకపలుకులు మాట్లాడి, స్టేషన్ ఘన్‌పూర్‌లో బజారు భాష మాట్లాడాడని అన్నారు. రాజకీయాల్లో హద్దు దాటకూడదని ఇన్నాళ్ళు సంయమనంతో వ్యవహరించామన్నారు. తాము కూడా రేవంత్ లెక్కనే మాట్లాడితే బయటతిరగలేరని అన్నారు. తాము కూడా రేవంత్ రెడ్డి బట్టలు విప్పగలమన్నారు. తాము కూడా సాగర్ సొసైటీ, మైహోం భుజా వ్యవహారాల గురించి మాట్లాడగలమన్నారు. అందాల పోటీతో ఏం సాధించాలనుకుంటున్నారు?

అందాల పోటీలు పెట్టి రేవంత్ ఏం సాధించాలనుకుంటున్నారు? కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్రం అప్పులు పాలైందని చెబుతూ అందాల పోటీలు పెడతారా?, మింగ మెతుకు లేదు. మీసాలకు సంపెంగ నూనె అన్నట్టుంది అందాల పోటీ కథ అని అన్నారు. రూ. 46 కోట్లతో ఫార్ములా ఈ రేసు పెట్టి రాష్ట్రానికి ఏం తెస్తామో చెప్పినా వినకుండా అడ్డగోలుగా మాట్లాడిన రేవంత్ ఇవాళ రూ.250 కోట్లతో అందాల పోటీలు ఎందుకు నిర్వహిస్తున్నారు? అని ప్రశ్నించారు. అందాల పోటీలతో ఊరూరికీ బ్యూటీ పార్లర్ పెడతావా? ఇప్పుడు అందాల పోటీలకు అంత ప్రాధాన్యత లేదని అన్నారు. కరెంట్ కోతలు, తీవ్ర వ్యవసాయ సంక్షోభంలో రాష్ట్రం చిక్కుకుంటే, ప్రభుత్వం ఫోకస్ మొత్తం అందాల పోటీల మీద ఉందని అన్నారు.

# మణిపూర్ హింసాకాండ.. ఆ కేసులన్నింటినీ గువహటిలోనే విచారించాలి

**అక్షర విజేత,ఢిల్లీ:**



మణిపూర్ హింసాకాండ కేసులను గువహటికి బదిలీ చేస్తున్నట్లు సుప్రీంకోర్టు సోమవారం స్పష్టం చేసింది. ప్రస్తుతం సిబిఐ విచారణ చేపడుతున్న ఈ కేసులను గతంలో అస్సాంకి బదిలీ చేసింది. బదిలీ చేయబడిన కేసుల విచారణ గువహటి కోర్టులోనే జరుగుతుందని మేము స్పష్టం చేస్తున్నాం అని సిజెఐ సంజీవ్ ఖన్నా వ్యాఖ్యానించారు. 2023, ఆగస్ట్ 25న ముందస్తు విచారణ కోసం గువహటికి బదిలీ చేసిన కేసులలో విచారణపై న్యాయవాది చేసిన వాదనలను పరిగణనలోకి తీసుకున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది. సిజెఐ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం కూడా జస్టిస్ గీతామిట్టల్ నేతృత్వంలోని కమిటీ పదవీకాలాన్ని 2025, జులై 31 వరకు పొడిగించింది. ఈ కేసు తదుపరి విచారణను జులై 21కి వాయిదా వేసింది. మణిపూర్ జాతి హింస ఘటనల్లో బాధితుల ఆశ్రయం మరియు ఉపశమనం కోసం బాంబే హైకోర్టు జడ్జి ఎస్.పి.జోషి, ఢిల్లీ హైకోర్టు మాజీ జడ్జి ఆశా మీనన్, జమ్ముకాశ్మీర్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి గీతా మిట్టల్ అధ్యక్షతన సుప్రీంకోర్టు 2023 ఆగస్టు 7న ఒక కమిటీని నియమించిన సంగతి తెలిసిందే. గతేడాది ఆగస్టు 5న కమిటీ పదవి కాలాన్ని సుప్రీంకోర్టు ఆరు నెలలు పొడిగించింది. మణిపూర్‌లో వాతావరణం, నేర విచారణ న్యాయమైన ప్రక్రియను నిర్ధారించాల్సిన అవసరాల రిత్యా సుప్రీంకోర్టు గతంలో 27 కేసులను అస్సాంకి బదిలీ చేసింది. ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన కేసుతో పాటు లైంగిక వేధింపుల కేసులు, ఆయుధాల లూటీ కేసులు వీటిలో ఉన్నాయి. బదిలీ అయిన కేసులను పరిష్కరించడానికి ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది న్యాయాధికారులను నామినేట్ చేయాలని గువహటి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సుప్రీంకోర్టు ఆదేశించింది.

# అనకాపల్లిపై అణు రాబంధు..

ఉత్తరాంధ్ర ప్రజలను మరో అణుధార్మిక విద్యుత్తు కేంద్రం వెంటాడుతోంది. ఇప్పటికే కొవ్వాడ ప్లాంట్ నిర్మాణ ప్రక్రియపై విరుచుకుపడిన ఉత్తరాంధ్ర ప్రజానీకం మరో ఉద్యమానికి సన్నద్ధమయ్యే పరిస్థితులు తప్పటం లేదని మేధావి వర్గం హెచ్చరిస్తోంది. అనకాపల్లి థర్మల్ పవర్ స్టేషన్ కబురు ఉత్తరాంధ్రను కలవరపెడుతోంది. అనకాపల్లిలో 2,800 మెగావాట్ల సామర్థ్యంతో న్యూక్లియర్ పవర్ ప్రాజెక్టును నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం ఓ నిర్ణయానికి వచ్చింది. ఈ బాధ్యతను నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ అప్పగిస్తోంది. ఈ ప్రాంతంలో ఇందుకు కనీసం 2,000 ఎకరాల భూమిని కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ సమాచారం మీడియాలో హల్ చల్ కావటంతో ఉత్తరాంధ్ర ప్రజానీకం ఉలిక్కిపడింది. తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేస్తోంది.

**తెరమీదకు కొవ్వాడ గుణపాఠం**

సుమారు పదేళ్ల కింద, శ్రీకాకుళం జిల్లా కొవ్వాడలో 6,000 మెగావాట్ల సామర్థ్యంతో అణుధార్మిక విద్యుత్తు కేంద్రం నిర్మాణ బాధ్యతను న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా చేపట్టింది. ఇందుకు సుమారు 2,000 ఎకరాల సస్యశ్యామలమైన వ్యవసాయ భూమిని, రాష్ట్రప్రభుత్వం సహాయంతో సేకరించి, రెండువేల కుటుంబాలను, ముఖ్యంగా సాంప్రదాయ మత్స్యకారులను, నిర్వాసితులు చేసి, నిరుపేద కుటుంబాల జీవితాల్లో భయానక వాతావరణం సృష్టించింది. కానీ ఇక్కడి జనం ఈ ఆ ప్రాజెక్టు పనులకు వ్యతిరేకంగా విరుచుకుపడ్డారు. ఫలితంగా ఇప్పటి ఈ పనులు ప్రారంభం కాలేదు. ఎప్పుడు పనులు ప్రారంభిస్తే.. అప్పుడు ప్రభుత్వానికి తగిన శాస్తి చెప్పటానికి జనం సిద్ధంగా ఉన్నామని ఉత్తరాంధ్ర జనం రాష్ట్ర ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నారు. రెండింతలకు పైగా సామర్థ్యం ఉన్న కొవ్వాడ ప్రాజెక్టు తో పోల్చి చూస్తే, అనకాపల్లి న్యూక్లియర్ పవర్ ప్రాజెక్టు కోసం, ఎన్టీపీసీ, 2,000 ఎకరాల భూమి కావాలని అనడం సబబుగా లేదు. పైగా, అటువంటి ప్రాజెక్ట్ కోసం, రోజుకు 300 కోట్ల గాలనుల నీరు కావాలని అనడం కూడా సమంజసం కాదు. పోలవరం ప్రాజెక్టు నుంచి లభ్యమయ్యే నీరు వచ్చిన తర్వాత కూడా, విశాఖ అనకాపల్లి ప్రాంతంలో నీటి కొరత ఉండగలదు. ఆ విషయం దృష్టిలో పెట్టుకుని, ఎన్టీపీసీ తీర ప్రాంతంలో, సముద్రం నీటిని శుద్ధి పరిచే సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలి.

**ఇక ఫుకుషిమా స్థితే**

న్యూక్లియర్ పవర్ ప్రాజెక్టు ఎంత ప్రమాదకరమో, జపాన్ లో ఫుకుషిమా న్యూక్లియర్ పవర్ ప్రాజెక్టు లో, 2011 లో జరిగిన అతి ఘోరమైన ప్రమాదం తర్వాత, ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు స్పష్టంగా అవగాహన వచ్చింది. ఆ ప్రమాదం కారణంగా, చాలా మంది ప్రాణాలు కోల్పోవడమే కాకుండా, లక్ష మంది ప్రజలు నిర్వాసితులు అయ్యారు. ప్రమాదానికి గురి అయిన న్యూక్లియర్ రియాక్టర్ల నుంచి రోజూ వస్తున్న వేల టన్నుల అణుధార్మిక జలాలను, ఈ రోజు వరకు జపాన్ ప్రభుత్వ సంస్థలు శుద్ధి చేయలేక పోతున్నాయి. ఈ రోజు అంచనాల ప్రకారం, 2011 లో ప్రమాదం జరిగిన రియాక్టర్లను పూర్తిగా శుద్ధి చేయాలంటే, 2050 సంవత్సరం వరకు సాధ్యం కాదు. అందుకు 18000 కోట్ల డాలర్లు ఖర్చు అవ్వగలదని జపాన్ ప్రభుత్వం అంచనా వేసింది. కాని నిపుణుల అంచనాల ప్రకారం, రియాక్టర్ల శుద్ధి ఇంకొక 30-.. 40 సంవత్సరాలు పడుతుంది. ఖర్చు అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి .

**సోలార్ పవర్ తో .. ఎంతో లాభం..**

కొవ్వాడ, అనకాపల్లి న్యూక్లియర్ పవర్ ప్రాజెక్ట్ ల లో కలిగే ఉద్యోగ అవకాశాలు అంతంతే.. స్థానికులకు ఉద్యోగావకాశాలు చాలా తక్కువ. ఆ ప్రాజెక్టులను తయారుచేసే సంస్థలు విదేశాల్లో ఉండటం వలన, ఆయా దేశాల్లో ఉద్యోగ అవకాశాలు అధికంగా ఉంటాయి. అంత ప్రమాదకరమైన న్యూక్లియర్ పవర్ ప్రాజెక్ట్ నుంచి సామాన్య ప్రజలకు అందుబాటులో లేని ఎలక్ట్రిసిటీ ఉత్పత్తి చేసే బదులు, ప్రతి గ్రామంలో, ఒక మెగావాట్ కు కావాల్సిన రూఫ్ టాప్ సోలార్ ప్యానెళ్లను, సోలార్ ఇరిగేషన్ పంప్ సెట్లను ప్రజలకు అందచేస్తే, వారి అవసరాలకు కావాల్సిన ఎలక్ట్రిసిటీ ఉత్పత్తి చేసుకుంటూ, డిస్కాంలకు మిగులు ఎలక్ట్రిసిటీ ని అమ్మి, అదనంగా ఆదాయం ఆర్జించే అవకాశం కలుగుతుంది. అదే కాకుండా, కేంద్రీకృతమైన న్యూక్లియర్ పవర్, సోలార్ ప్లాంట్ ల కారణంగా, ట్రాన్స్మిషన్ వైర్ల లో వ్యర్థం అయ్యే ఎలెక్ట్రిసిటీని పొదుపు చేసుకోవచ్చు. పైన సూచించిన విషయాలను దృష్టిలో పెట్టుకుని, న్యూక్లియర్ పవర్ ప్రాజెక్టులు, కేంద్రీకృతమైన సోలార్ ప్లాంట్ ల బదులు, సోలార్ రూఫ్ టాప్, సోలార్ ఇరిగేషన్ పంపుసెట్లు ప్రజలకు సులభంగా అందచేసి అటువంటి పథకాన్ని ఆలస్యం చేయకుండా చేపట్టాలని, అనకాపల్లి లో నిర్మిస్తామని ముందుకు వచ్చిన ఎన్టీపీసీ ప్రతిపాదికను ఆమోదించకూడదని మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ ఐఈఎస్ శర్మ అభ్యర్థిస్తున్నారు.

# తిరుమల శ్రీవారి ఆర్జితసేవా టికెట్ల విడుదల

**మార్చి 21న జ్యేష్టాభిషేకం టికెట్లు**

జూన్ 09 నుండి 11వ తేదీ వరకు జరుగనున్న శ్రీవారి జ్యేష్టాభిషేకం ఉత్సవంలో పాల్గొనేందుకు టికెట్లను మార్చి 21న ఉదయం 11 గంటలకు భక్తులకు అందుబాటులో ఉంచుతారు.

**మార్చి 21న వర్చువల్ సేవల కోటా విడుదల**

వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన జూన్ నెల కోటాను మార్చి 21న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

**మార్చి 22న అంగప్రదక్షిణం టోకెన్లు**

జూన్ నెలకు సంబంధించిన అంగప్రదక్షిణం టోకెన్ల కోటాను మార్చి 22న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

**శ్రీవాణి టికెట్ల ఆన్ లైన్ కోటా**

శ్రీవాణి ట్రస్టు టికెట్లకు సంబంధించిన జూన్ నెల ఆన్ లైన్ కోటాను మార్చి 22వ తేదీ ఉదయం 11 గంటలకు టీటీడీ విడుదల చేయనుంది. వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోటా%ౌ% వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా జూన్ నెల ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను మార్చి 22న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

**మార్చి 24న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదల**

జూన్ నెలకు సంబంధించిన ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను మార్చి 24న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. తిరుమల, తిరుపతిలలో గదుల కోటా విడుదల%తిరుమల, తిరుపతిలలో జూన్ నెల గదుల కోటాను మార్చి 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలి

**డిసిసి అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు.**



**అక్షరవిజేత మామడ:**

మండలం లోని కమల్కోట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎన్ ఆర్ డిజిటల్ క్యాంపెయిన్ సంస్థ ఆధ్వర్యం లో నరేష్ రెడ్డి,విజయ్ కుమార్ రెడ్డి లు స్కూల్ బ్యాగులు,పరీక్ష సామాగ్రి ఉచితం గా అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిసిసి అధ్యక్షుడు శ్రీహరి రావు మాట్లాడుతూ నరేష్ విజయకుమార్ రెడ్డి సంయుక్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమం మండలం లోని అన్ని గ్రామాల్లో కొనసాగించడం అభినందనీయం అని అన్నారు. చదువు వలననే విద్యార్థుల భవిష్యత్ నిర్ణయింపబడ్తుందనీ చదువును నిర్లక్ష్యం చేయకుండా విద్యార్థులు ఏకాగ్రత తో చదివి కేవలం ఉద్యోగం సాధించడం మాత్రమే లక్ష్యం కాకుండా ఇతరులకు ఉపాధి కలిగించే స్థాయికి లక్ష్యం పెట్టుకుని చదవాలి అని అపుడే చదివిన చదువుకు సార్ధకత ఏర్పడుతుందని వివరించారు. ఈ సందర్భం గా ప్రధానోపాధ్యాయులు పాఠశాల అదనపు గదుల కోసం వినతిపత్రం అందించారు. ఆయన సానుకూలం గా స్పందించి సంబంధిత మంత్రితో మాట్లాడి సాధ్యమైనంత త్వరగా నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా గా ఇటీవల అనారోగ్యం తో మృతి చెందిన కమల్కోట గ్రామ మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భుజంగ శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ జైసింగ్ ,ఏఎంసీ వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్ ,కరుణాకర్ రెడ్డి,మాజీ ఏఎంసీ చైర్మన్ ఏనుగు లింగారెడ్డి,మాజీ ఎంపీపీ వకీల్,పడాల శ్రీనివాస్,కాలగిరి గంగారెడ్డి, నరేష్ రెడ్డి, నల్ల లింగా రెడ్డి,భోజన్న,అన్వర్,సల్కం శేఖర్,మంగు లింగన్న, రెడ్డి నర్సారెడ్డి,రఫీ,ఉమేష్ రెడ్డి సిరాజ్,తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా నిలిచిన సిద్దులు



**అక్షర విజేత గజ్వేల్:**

జగదేవపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన కోడకండ్ల సాయి కిరణ్ వారం రోజుల క్రితం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న స్థానిక గ్రామ మాజీ ఉప సర్పంచ్ సిద్దులు సోమవారం రోజు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబానికి అండగా నిలిచి 50కిలోల సన్న బియ్యం నిత్య వసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయి కిరణ్ మృతి చెందడం చాలా బాధాకరమైన విషయం అని అన్నారు. సాయి కిరణ్ కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటానని అన్నారు. యువత ఇలాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మనం సంపాదించిన దాంట్లో లేని తృప్తి ఇలాంటి సేవ చేయడంలోనే సంతృప్తి ఆనందం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ భజరంగ్ దళ్ యూత్ సభ్యులు ప్రశాంత్,రాఖీ,నాగుల్,శ్రీను,కార్తీక్,బన్నీ,సన్నీ,బాల్ రాజు,దిలీప్,రాజు,వెంకట్,అంజి,తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి



**అక్షర విజేత :చిగురుమామిడి:**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని మండల ప్రజా పరిషత్ సూపరింటెండెంట్ ఖాజా మోయినోద్దిన్ అన్నారు. సోమవారం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లతో పాటు సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ స్వరూప, ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, వేణుగోపాల్, రహీం, కవిత, శ్రీదేవి, లావణ్య, సిఅర్పి బెజ్జంకి ఆంజనేయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలి

## ఇంకొకరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలి

**అక్షర విజేత,చొప్పదండి:**

చొప్పదండి పట్టణంలోనిస్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవతరగతి విద్యార్థులకు సోమవారం వీడ్కోలుసమా వేశం జరిపారు. ఈ సమావేశంలో మాజీ మునిసిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, మాజీ వైస్ చైర్ పర్సన్ విజయలక్ష్మి.మండల విద్యాధికారి దీక్షితుల శ్రీనివాస్ , పాఠశాల శ్రేయోభిలాషి ఇప్పనపల్లి సాంబయ్య, ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి , ఉపాధ్యా యులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యా యులు వైద్యుల రాజరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తల్లితండ్రుల కష్టాన్ని దృష్టిలో పెట్టుకొని బాగా చదివి మంచిమార్కు-లు సాధించాలన్నారు. ఉన్నత లక్ష్యాలు నిర్దేశించు కొని వాటి కనుగుణంగా కృషి - చేస్తూ వారు కోరుకున్న రంగంల) ఉన్నత స్థానంలో ఉండాలన్నారు. విద్యార్థులకు

మండల విద్యాధికారి .శ్రీనివాస్ మాట్లాడుతూ విజయానికి అడ్డదారులు లేవని, విద్యా ర్థులు స్వయంకృషిపైనే ఆధారపడాలని, ఇతరులకు మార్గదర్శకంగా ఉండాలని చెప్పారు.

ఇప్పనపల్లి సాంబయ్య మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్న స్థానం. నుండి ఉన్నత స్థానానికి ఎదిగి మరొకరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగి పాఠశాలకు పేరు ప్రఖ్యాతులు తేవాలన్నారు. నీరజ భూమారెడ్డి పదవ తరగతిలో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రైజ్ మనీ ప్రకటించారు. పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, జరల్, పద్మ, పుష లత, సత్యనారాయణ, శారద, షరీఫ్ పాషా, సుధారాణి, వీరెందర్, శారద, సమత, కృష్ణ, లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి మంచి. మార్కులు సాధించి జీవితంలో) ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.




# మామడ సెక్షన్ పరిధిలోని ఆర్టిజన్ కార్మికులను వేధిస్తున్న మామడ ఏఈ



**అక్షరవిజేత మామడ:**

ఆర్టిజన్ కార్మికులను బానిసలు గా చూస్తూ వెట్టి చాకిరీ చేపిస్తూ అదనపు వేతనాలు చెల్లించకుండా బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు పని భారం అధికమవుతుందని తెలియజేసిన పట్టించుకోవడం లేదు మాకు ఉన్నటువంటి స్టాండింగ్ ఆర్డర్ ప్రకారం రోజుకి ఎనిమిది గంటల చొప్పున వారానికి నలభై ఎనిమిది గంటలు మించకుండా వారానికి ఒక వీక్ ఆఫ్ ఇస్తూ నెలలో ఇరవై ఆరు షిఫ్టులు డ్యూటీలు చేపించాలి

కానీ విరామం లేకుండా ఇష్టానుసారంగా డ్యూటీలు చేపిస్తున్నారు

సీఏండీ ముగ్గురికి తక్కువ కాకుండా అందుబాటులో ఉన్నటువంటి ఓఎన్ఎం స్టాఫ్ తో డ్యూటీలు చేపించమని ఇచ్చిన ఆర్డర్ ను కూడా తుంగలో తొక్కి ఆర్టిజన్ కార్మికులపై పని భారాన్ని మోపుతూ కార్మికులను వేధిస్తున్నారు

మాకు అత్యవసరము ఉండి మేము సెలవు పెట్టుకుంటే వేతనం కట్ చేస్తూ ఓఎన్ఎం సిబ్బంది తో చేపించాల్సిన డ్యూటీలను వాళ్లతో చేపించకుండా వాళ్లు లీవ్ లో ఉన్నారని తప్పుడు సమాచారం ఇస్తూ కావాలని మాతో అదనపు డ్యూటీలు చేపిస్తున్నారు.

ఏఈ నీ అడుగుతే ఎవరికైనా చెప్పుకొండ్రి లేబర్ కోర్టుకు కూడా వెళ్ళండి అని నిర్లక్ష్యం గా మాట్లాడుతున్నారు. మాకు లీవులు ఉండి కూడా లేని విధంగా ఉన్నది మా పరిస్థితి

సెక్షన్ లో ఉన్నటువంటి స్టాఫ్ ని సమానంగా చూడాల్సిన ఏఈ ఓఎన్ఎం స్టాఫ్ ని ఒకరకంగా చూస్తూ ఆర్టిజన్ కార్మికులను చులకనగా బానిసల్ల చూస్తున్నాడు.

ఓఎన్ఎం స్టాఫ్ కి సబ్ స్టేషన్ లో డ్యూటీ ఉన్న రోజు సబ్ స్టేషన్ సమయానికి రాకుండా వాళ్లకు సపోర్ట్ చేస్తూ మమ్మల్ని డ్యూటీ చేయమని బెదిరిస్తూ వేధిస్తున్నారు

మా సమస్యను ఎన్నోసార్లు విన్నవించిన పట్టించుకోకుండా మాపై పని భారాన్ని మోపుతూ మమ్మల్ని వేధిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు అని వివరించారు.

# దళితులపై కాంగ్రెస్ పార్టీ కపాట ప్రేమ కురిపిస్తుంది

**అక్షర విజేత: చిగురుమామిడి:**

చిగురుమామిడి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య అధ్యక్షత పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి,బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ల దిష్టి బొమ్మ దగ్ధం చేయడం అప్రజాస్వామిక చర్యగా భావిస్తున్నమన్నారు,దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. అసలు స్పీకర్ ని ఎక్కడ కూడా ఏకవచనంతో సంభోదించలేదని కేవలం కాంగ్రెస్ పార్టీ దళిత కార్డు వాడుకుని తమ తప్పులను కప్పి పుచ్చుకునే ప్రయత్నం చేస్తుంది అన్నారు. దళితలు దళితులు అని ఇవ్వాళ కాంగ్రెస్ పార్టీ వారిపై కపట ప్రేమ చూపిస్తుంది నిజానికి దళితులని ఊరికి దూరంగా పెట్టి అంటరాని వారీగా చిత్రీకరించిందే కాంగ్రెస్ పార్టీది అని ఆనాడు అంబేద్కర్ ని ఓడించింది ఇదే కాంగ్రెస్ పార్టీ అని మరవొద్దు అన్నారు. కానీ బిఆర్ఎస్ పార్టీ అలా కాదు దళిత బందు పథకం పెట్టి దళితులు ఆత్మగౌరవం తో బతికేలా చేసింది



అన్నారు. అట్లాగే రాజధాని నడిబొడ్డున 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం పెట్టి దళితుల ఆత్మ గౌరవాన్ని ఆకాశానికి తాకేల చేసింది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. అలాగే రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టింది కేసీఆర్ అని అన్నారు. దళితులను ఓటు బ్యాంకు గా వాడుకుని కాంగ్రెస్ పార్టీ దళితుల గురించి మాట్లాడడం హాస్యాస్పదం అని అన్నారు. రైతాంగం తరుపున, ఆడ బిడ్డల తరుపున, ఆరు గ్యారంటీల అమలు గురించి ప్రశ్నిస్తే తట్టుకోలేక కుయుక్తితో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ని కాంగ్రెస్ ప్రభుత్వం సస్పెండ్ చేయడం అప్రజాస్వామికం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మామిడి అంజయ్య,మాజీ మండల అధ్యక్షులు రామోజు కృష్ణమాచారి,ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు,యువజన విభాగం అధ్యక్షులు తాటికొండ సందీప్ రెడ్డి,సోషల్ మీడియా కన్వీనర్ బొట్ల రవీందర్, గ్రామశాఖల అధ్యక్షులు ఆకవరం మఠం శివప్రసాద్,శ్యామకుర సంపత్ రెడ్డి,ఎస్ కె సిరాజ్, శ్రీనివాస్, బోయినీ రమేష్,తిరుపతి రెడ్డి,ముస్కుల కృష్ణా రెడ్డి,మాజీ సర్పంచ్ లు సన్నీళ్ల వెంకటేశం,బోయిని శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వీడ్కోలు

**అక్షర విజేత, మోర్తాడ్ :**

కమ్మర్పల్లి మండలం కోనాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు పదో తరగతి పూర్తవుతున్న విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి. హెచ్. రాంప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు సంవత్సరమంతటట చక్కటి ప్రణాళిక బద్ధంగా చదివిన విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులై పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తేవాలని, అందరు విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆయన కోరారు . విద్యార్థులు పరీక్షలలో భయాందోళన గురి కావద్దని చక్కగా చదివి మంచి మార్కులు సంపాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ధర్మేందర్, హిమావతి, గీత, అరవింద్ కుమార్,




రామకృష్ణా, భాస్కర్ శ్రీధర్, రాజరాజేశ్వరీ పాల్గొన్నారు.

# శ్రీఉమామహేశ్వర సేవా సమితి గోటి తలంబ్రాలను భద్రాచలం ఏఈఓకు అందజేత

**శ్రీఉమామహేశ్వర సేవాసమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్**





అక్షర విజేత ,గణపురం:

గణపురం మండలం భద్రాచల శ్రీ సీతారాముల కళ్యాణం కొరకు గోటుతో వలసిన తలంబ్రాలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని ధర్మ రావుపేట శ్రీఉమామహేశ్వరసేవాసమితి ఆధ్వర్యంలో భద్రాచలపుర వీధులలో ఊరేగింపుగా తీసుకొని స్వామి గుడి చుట్టూ ప్రదక్షిణ చేసి గోటి తలంబ్రాలు, ముత్యాలు, నూతన వస్త్రాలు, పండ్లు, పువ్వులు, స్వీటు ఆలయ అధికారి ఏఈఓ కు అందజేయడం జరిగింది. గోటితలంబ్రాలతో పాటు శ్రీరామనవమికి మహా అన్నదానప్రసాదంకొరకురెండుక్వింటాలబియ్యంవిరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం దాదాపు 100 మంది సేవకులుగా చేరుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని శ్రీ ఉమామహేశ్వర సేవాసమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆకుల దామోదర్, దేనికి రాజేందర్, కనికల శివకృష్ణ, కురిమిళ్ళ తిరుపతి, తనికెళ్ళ వసంత, పోలు రాజమ్మతదితర సేవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సాదుల ఆత్మరాములు ను అభినందించిన సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరి కృష్ణ



అక్షర విజేత సిద్ధిపేట

సిద్ధిపేట అదనపు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా సాదుల ఆత్మరాములు ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జి ఓ, ఆర్ టి, నం 210 బీ 10 తారీకు -3 నెల -2025 ను జారిచేయడం జరిగింది. సోమవారం రోజు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ జి ఓ కాపీ ని క్యాంపు కార్యాలయం లో సాదుల ఆత్మ రాములు కు అందజేయడం జరిగింది. సాదుల ఆత్మారాములు తన నియమానికి సహకరించిన జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ కి, జగ్గారెడ్డి కి, ముఖ్యంగా నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ కి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టి. నర్సారెడ్డి కి ,చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి ధన్యవాదములు తెలపడం జరిగింది. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నమెట్ ప్లీడర్ ఎండీ రఫియిద్దిన్, డీసీసీ లీగల్ సెల్ జీవన్ రెడ్డి, న్యాయవాదులు రేణుక, బైరి ప్రవీణ్, సాదుల సాయి ప్రతాప్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు



# ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్‌కి అలవాటు పడి యువత ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు

**బెంట్టింగ్ లపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది**
**మోసపూరిత ప్రకటనలు, నమ్మి సందేశాలు సందేశాలు ఇతర వివరాలు పంపవద్దు**
**ఎవరు కూడా డబ్బులు ఉచితార్ధంగా ఇవ్వరు**
**ఆన్లైన్లో డబ్బులు ఎక్కువ ఇస్తామంటే ఎట్టి పరిస్థితుల్లో కూడా నమ్మవద్దు**



అక్షర విజేత సిద్ధిపేట

యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్,గేమ్ యాప్‌లకి అలవాటు పడి అప్పుల పాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని,అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ కి పాల్పడిన,ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన శిక్షలు తప్పవని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నేటి సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం, సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగింది, ప్రతిఒక్కరికీ ఇంటర్నెట్ అందుబాటులో ఉండడం, కొన్ని సందర్భాల్లో అవగాహన లోపం వల్ల చాలామంది ప్రజలు, యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు.

మోసపూరిత ప్రకటనలు, సందేశాలు చూసిమోసపోతున్నారు, ఆన్లైన్ బెట్టింగులు పెట్టడం, ఆన్లైన్ లో పెయింగ్ గేమ్స్ ఆడటం, గుర్తింపు లేని అంతర్జాల సంస్థల్లో డబ్బు పెట్టుబడుల వల్ల చాలామంది ఆర్థిక నష్టాల బారిన పడుతున్నారని తద్వారా జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపినారు. అవగాహన లేక అత్యాశకు పోయి ఆన్లైన్ నందుపెట్టుబడులు పెట్టడం వల్ల కూడా ప్రజలు మోసాలబారిన పడుతున్నారు, బెట్టింగ్ యాప్ లు చాలా ప్రమాదకరమైనవి, వీటిల్లో ఒక్కసారి చిక్కుకుంటే బయటకు రావడం ఇబ్బంది అవుతుంది, యాప్ నిర్వాహకుల నుండి బెదిరింపులు వస్తాయి అన్నారు.

తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్,గేమింగ్ యాప్స్ కి బానిసలుగా మరి అప్పులపాలపై ప్రాణాలకుమీదకు తెచ్చుకొని విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ముఖ్యం గా సోషల్ మీడియా ఇన్ఫ్లున్సర్లు సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో దీని వ్యసనం పెరుగుతోందని వీటి కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ కి పాల్పడిన ,ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు.

ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ లు ఆయా యాప్ నిర్వహకుల సూచనల మేరకే ఆపరేట్ చేయబడుతాయని, ఆన్లైన్ గేమింగ్ మాటున ప్రమాదకర మాల్ ప్రాక్టీస్ ఉంటుంది ఫేక్ లింక్స్ తో వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు తెలుసుకొనే అవకాశం ఉన్నందున గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈఅక్రమ బెట్టింగ్ యాప్‌లను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసేఎవరిపైనా ఉపేక్షించేది లేదని ప్రజలు,యువత అప్రమత్తంగా ఉండి, ఇటు వంటి కార్యకలాపాలపై వెంటనే డయల్ 100 కు,స్థానిక పోలీస్ వారికి సమాచారం అందిస్తే చట్టపరమైన చర్యలుతీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో సోషల్ మీడియా ఇన్ఫ్లుఎన్సర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అక్రమ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి ప్రచారాన్ని చేయవద్దని, ఆన్‌లైన్ బెట్టింగ్ , ఆన్‌లైన్ గేమ్స్ వలన కలిగే పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 22 మందికి రూ.36,000/- వేల జరిమానా

అక్షర విజేత సిద్ధిపేట

సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్ధిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 22 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సోమవారం రోజు సిద్ధిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు,న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 22 మందికి ? 36,000/-వేల రూపాయల జరిమాన విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ఈవీఎం గోదాంను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి



అక్షర విజేత సిద్ధిపేట

సోమవారం జిల్లా కలెక్టరేట్ పక్కనగల ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. త్రైమార్శిక కాల పరిశీలనలో భాగంగా గోదాం చుట్టూ కలియ తిరిగారు. లాగ్ బుక్ చెక్ చేసి విజిటర్స్ రిజిస్టర్ లో సంతకం చేశారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం చుట్టు సిసి కెమెరాల పనితీరు, పోలిస్ అధికారులు 24/7 గట్టి బందోబస్తు ఏర్పాటు అలాగే రెవెన్యూ అధికారులు తరుచు గోదాం పరివాహక ప్రాంతాన్ని పర్యవేక్షణ చెయ్యాలని సూచించారు.




# ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి





అక్షర విజేత సిద్ధిపేట

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికిప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 43 ఫిర్యాదులు, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో శంభీపూర్ క్రిష్ణ



**అక్షర విజేత, దుండిగల్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ దూలపల్లిలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి రేణుక ఎల్లమ్మ తల్లి వార్ల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ.ఈ సందర్భంగా వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారు మాట్లాడుతూ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు దేవేందర్, సంజీవ్, రవీందర్, కిరణ్, పిఏసిఎస్ డైరెక్టర్లు మధుసూదన్, శ్రీనివాస్, కృష్ణ, దుండిగల్ మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ శివ యాదవ్, దుండిగల్ మున్సిపల్ యూత్ ప్రెసిడెంట్ మైసిగారి శ్రీకాంత్, ఆలయ కమిటీ సభ్యులు మహేష్, యాదగిరి, పవన్, నాయకులు చందన్, కుమార్, వెంకటేష్, రమేష్, రవి, అరుణ్, సాయి, శేఖర్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం



**అక్షర విజేత సిద్ధిపేట**



జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం ప్రతి సంవత్సరం 18 సంవత్సరాలు నిండిన యువత ఓటర్ నమోదు చేసుకునేలా చూడాలని తెలిపారు.ఎలక్ట్రోరల్ రోల్ లో ఫోటో, అడ్రస్ ఇతరత్రా అబ్డేట్ చేసేందుకు సహకరించాలని సూచించారు.అలాగే అవసరమైన చోట కొత్త పోలింగ్ స్టేషన్ ఏర్పాటు మరియు పోలింగ్ స్టేషన్ మార్పు ఇతరత్రా విషయాల కోసం బీ ఎల్ ఓ లకు రాజకీయ పార్టీల తరపున బూత్ లెవెల్ ఏజెంట్లను కేటాయించాలని తెలిపారు.ఈ సమావేశం లో భారతీయ జనతా పార్టీ, సిపిఎం, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ ఎంపీ రఘునందన్ రావును సన్మానించిన నాయిని సందీప్



**అక్షర విజేత గజ్వేల్:**

సిద్ధిపేట జిల్లా గజ్వేల్ లో మెదక్ ఎంపీ రఘునందన్ రావును గజ్వేల్ బిజెపి నాయకుడు నాయని సందీప్ సన్మానించారు. అనంతరం నాయిని సందీప్ మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు గజ్వేల్ పర్యటనకు వచ్చిన సందర్భంగా మా ఇంటికి వచ్చి తేనేటి విందు స్వీకరించడం జరిగిందని ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, సీనియర్ నాయకులు కప్పర ప్రసాద్ రావు, మనోహర్ యాదవ్,స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

## జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు

**అక్షర విజేత:చిగురుమామిడి:**

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నట్లు జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు అన్నారు. మండలంలోని చిన్న ముల్కనూరు గ్రామంలో గల మండల ప్రాథమిక పాఠశాలలో పీఎం శ్రీ నిధులచే ఏర్పాటుచేసిన ప్రీ ప్రైమరీ తరగతి గదిని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పీఎం శ్రీ కింద 22 పాఠశాలలు ఎంపిక అయ్యాయని అందులో చిన్న మూల్కనూరు పాఠశాల ఒకటని గుర్తు చేశారు. పీఎం శ్రీ నిధులను సక్రమంగా వినియోగించి పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని చెప్పారు. మండలంలోని ఆయా గ్రామాలలో గల ప్రీ ప్రైమరీ, 6 నుంచి 14 సంవత్సరాల పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు కాకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను నిరుపేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం జిల్లా విద్యాధికారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరల్ అధికారులు శ్రీనివాస్, అశోక్ రెడ్డి, మండల విద్యాధికారి




పావని,స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రబియ బసిరి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శారద, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు భవాని, ఉపాధ్యాయులు శ్రీనివాస్, పద్మ, లావణ్య,సిఆర్పి శ్రీవాణి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన శివ శంకర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మెపా రాష్ట్ర కమిటీ





**అక్షర విజేత, గణపురం:**

గణపురం మండల కేంద్రానికి చెందిన పెండ్యాల శివశంకర్ గత కొన్ని నెలలుగా హైదరాబాద్ పట్టణంలోని ఎంఎన్ జె ప్రభుత్వ హాస్పిటల్ లో క్యాన్సర్ వ్యాధితో చికిత్స పొందుతూ మరణించిన విషయం తెలిసిందే. అయితే సోమవారం విషయం తెలుసుకున్న తెలంగాణ ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు రేగుల మొగిలి ముదిరాజ్ ఆధ్వర్యంలో శివశంకర్ నివాసానికి చేరుకొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి 5000/రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీసా రమేష్ ముదిరాజ్,ట్రెజరర్ మధుసూదన్ ముదిరాజ్, భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కౌటం రమేష్ ముదిరాజ్,మెపా ములుగు జిల్లా అధ్యక్షులు వీరబోయిన రాజేందర్ ముదిరాజ్, కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ జోడు ప్రదీప్ ముదిరాజ్,పెండ్యాల సలేంద్రం, రవీందర్,సాంబయ్య, శ్రీనివాస్,మండల యూత్ అధ్యక్షులు వెంకటేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ ఆధ్వర్యంలో పుల్లూరు బండ త్రికుటేశ్వరాలయంలో కోటి తలంబ్రాల దీక్ష




## రామకోటి రామరాజు కృషికి ఘన సన్మానం

**అక్షర విజేత గజ్వేల్:**

భద్రాచల దేవస్థాన సీతారాముల కల్యాణానికి గోటి తలంబ్రాలు అందించాలని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ శ్రీకారం చుట్టింది. గత 26సంవత్సరాల ఆధ్యాత్మిక కృషి, పట్టుదలను గుర్తించి భద్రాచల దేవస్థాన గోటి తలంబ్రాల కార్యక్రమం ముచ్చటగా మూడో సారి సంస్థ అధ్యక్షులు ... భాగంగా సోమవారం నాడు సిద్ధిపేట మండలం పుల్లూరు బండ త్రికుటేశ్వర దేవాలయంలో కోటి తలంబ్రాల దీక్ష పెద్ద ఎత్తున నిర్వహించారు. ఇందులో 100మందికీ పైగా భక్తులు పాల్గొని 3గంటలపాటు రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఒలిచి రామకోటి రామరాజుకి అక్కడే అందజేషి రామభక్తిని చాటుకున్నారు. మేము భద్రాచల వెళ్ళలేకున్న మా తలంబ్రాలు వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి అద్భుత అవకాశం కల్పించినందుకు ఆలయ నిర్వాహకులు రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు బాలకిషన్, భక్తులు పాల్గొన్నారు.



# తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశ కార్యకర్త ధర్నా

అక్షర విజేత: చిగురుమామిడి:

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని తహసీల్దార్ ఆఫీస్ ఎదుట ఆశా కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం నాయబ్ తహసీల్దార్ స్వరూప రాణి కి వినతి పత్రం ఇవ్వడం అందజేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆశాలకు 18,000 పిక్స్ వేతనం ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు ఆశా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారెళ్ళ శ్రీలత హాజరై మాట్లాడుతూ 19 సంవత్సరాల నుంచి ఫిక్స్ వేతనం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆశల తో వెట్టి చాకిరి చేయించుకుంటున్నదన్నారు . గౌట్ డెలివరీ టార్గెట్ లు పెట్టి మానసికంగా




ఆశలను హింసిస్తున్నారు. ఉద్యోగ భద్రత లేదు, పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించలేదు. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వము తాము అధికారంలోకి వస్తే ఆశలకు పిక్స్ వేతనం ఇస్తాం అన్నారు. మా సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కానీ నేటికీ పరిష్కారం కాలేదనీ. అందుకని అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆశలకి 18,000లుఫిక్స్ వేతనం ఇవ్వాలని,పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని,50లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలని, 50వేలు, ఏ.ఎన్.ఎం ట్రైనింగ్ చేసిన ఆశలకు ప్రమోషన్ ఇవ్వాలని, 2023 సెప్టెంబర్25 15రోజుల సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి. ఇంకా తదితర డిమాండ్లను పరిష్కరించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు నాగెల్లి పద్మ, కార్యదర్శి బోయిని ప్రియాంక, నాయకులు అంజలి, కవిత, కమల, సరోజన, సునీత, శోభ, లింగవ్వ, సరోజన, సాహిదవేగం తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలి

ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు, పానుగోతు ఛత్రునాయక్ అక్షర విజేత గరిడేపల్లి




అక్షర విజేత గరిడేపల్లి

గరిడేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన. పదవ తరగతి విద్యార్థుల వీడుకోలు కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో పదవ తరగతి చాలా ముఖ్యమైనదని విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని కోరారు.. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్ష రాయబోయే విద్యార్థులకు హాల్ టికెట్స్ అందజేశారు. విద్యార్థులు సంస్కృతిక ఉపాధ్యాయులు 9వ,10తరగతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# పేకాట స్థావరంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్,పోలీసుల దాడి



## రూ15,850/- వేల, 05 మొబైల్ ఫోన్లు స్వాధీనం

అక్షర విజేత గజ్వేల్:

గజ్వేల్ పట్టణం ఆర్ అండ్ ఆర్ కాలనీ సమీపంలో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు గజ్వేల్ పోలీసులు వెళ్లి రైడ్ చేసి 05 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఒక వ్యక్తి పారిపోయినాడు వారి వద్ద నుండి 15,850/- వేల రూపాయలు, 05 మొబైల్ ఫోన్లు, స్వాధీనం చేసుకున్నారు.

గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.

పేకాట ఆడిన వారి వివరాలు

1 జిల్లా జహంగీర్ తండ్రి మల్లయ్య

2 సామర్లపల్లి ప్రశాంత్ తండ్రి నరసయ్య

3 పెద్ద కుర్మా రాయుడు తండ్రి మల్లయ్య

4 కొక్కొండ కృష్ణమూర్తి తండ్రి భూమయ్య

5 మండల దేవేందర్ రెడ్డి తండ్రి ప్రతాపరెడ్డి

అందరి నివాసం ఆర్ అండ్ ఆర్ కాలనీ గజ్వేల్ పట్టణంవాసులే

పరారీలో ఉన్న వ్యక్తిపేరుశేఖర్ గ్రామం కిష్టాపూర్ ఆర్ అండ్ ఆర్ కాలనీఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు,పోలీసులు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట,బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.



# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల అందజేత

గజ్వేల్ కస్తూర్బా పాఠశాలలో 35 ప్యాడ్లు,నెంటూర్ ప్రభుత్వ పాఠశాలలో 55 అందజేత



అక్షర విజేత గజ్వేల్ :

గజ్వేల్ మండలంలోని కస్తూర్బా పాఠశాలలో మరియు వర్గల్ మండలం నెంటూర్ ప్రభుత్వ పాఠశాలలో ఎస్సెస్సీ పబ్లిక్ పరీక్షల దృష్ట్యా నెంటూరు గ్రామానికి చెందిన కిచ్చుగారి స్వామి కిచ్చుగారి పాండు ఆధ్వర్యంలో విద్యార్థుల సౌకర్యార్థం 90 మంది విద్యార్థినీ విద్యార్థులకు సోమవారం పరీక్ష ప్యాడ్ ల వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. మంచిగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు ఆకాంక్షించారు. రాబోవు రోజుల్లో సేవా దృక్పథంతో తమ వంతుగా పేద విద్యార్థులకు సహాయం చేయడానికి ముందుకొస్తానన్నారు.

# ఆర్య వైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి

## జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు





అక్షర విజేత గరిడేపల్లి

ఆర్య వైశ్యులు ఆధునిక సమాజంలో అన్ని రంగాల్లో రాణించాలని సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు కోరారు. గరిడేపల్లిలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం జరిగిన మండల ఆర్యవైశ్య సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆర్య వైశ్యులు సంఘటితంగా ఉండి ప్రతి రంగంలో తమ దైన శైలిలో ముందుకెళ్లి అందరికీ ఆదర్శంగా నిలవాలని ఆయన కోరారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం నూతన కార్యాలయ భవనాన్ని నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యాలయ భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించినప్పటికీ కొన్ని అడ్డంకులతో నిర్మాణ పనులు జరగలేదని ఆ స్థలానికి ఉన్న అడ్డంకులను తొలగించి నూతన కార్యాలయ భవన నిర్మాణం కోసం జిల్లా ఆర్యవైశ్యుల సహకారంతో కృషి చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర మంత్రివర్యులు నలమాల ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో జిల్లా ఆర్యవైశ్యుల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల గ్రామాల కమిటీలను త్వరలోనే వేయనున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు ఆర్యవైశ్య సంఘంలో సభ్యత్వం లేని వారు సభ్యత నమోదు చేసుకోవాలని దీనికోసం మండల ఆర్యవైశ్య సంఘం నాయకులతో సమావేశాలు నిర్వహించి సభ్యత్వ నమోదులో ప్రతి ఒక్క ఆర్యవైశ్యుడు ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సమాజంలోని అభివృద్ధిలో ఎంతో కొంత భాగస్వామ్యాన్ని అందిస్తున్న ఆర్యవైశ్యులు తమ సంఘం అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి పెట్టి సహకరించాలని ఆయన కోరారు. వచ్చేనెల 13న జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని కోదాడులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి జిల్లాలోని ఆర్యవైశ్య కుటుంబాలన్నీ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతగిరి ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు వంగవీటి శ్రీనివాస్ మాట్లాడుతూ రాణించేందుకు ప్రాధాన్యత నివ్వాలని కోరారు. ఆర్యవైశ్యుల మధ్య చిన్న చిన్న విభేదాలు ఉన్నప్పటికీ రాజకీయంగా పోటీలో నిలిచిన సమయంలో అన్ని విభేదాలను పక్కకు పెట్టి ఆర్యవైశ్యులందరూ ఐక్యంగా పనిచేయాలని ఆయన కోరారు. రానున్నది ఎన్నికల సంవత్సరమని స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో ఏప్రాంతంలోనైనా ఆర్యవైశ్యులు రాజకీయ ప్రాతినిధ్యం కోసం పోటీలో నిలబడితే ఆ ప్రాంతంలోని ఆర్యవైశ్యులు అందరూ సంఘటితంగా ఏర్పడి గెలిపించే విధంగా కృషి చేయాలని ఆయన సూచించారు. రాజకీయ ఉన్నత పదవులు సాధించటం ద్వారానే సంగం అభివృద్ధి చెందుతుందని, ఆర్యవైశ్య నిరుపేద కుటుంబాలకు చేయూత అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. సామాజిక సేవ చేసేందుకు రాజకీయ పార్టీలు పదవులు ఒక వేదికగా నిలుస్తాయని, అటువంటి వేదికలను ఆసరాగా చేసుకుని రాజకీయంగా ఆర్య వైశ్యులు మరింతగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా నూతన కార్యవర్గంలో గరిడేపల్లి మండలానికి చెందిన 14 మందికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. అనంతరం జిల్లా కార్యవర్గంలో పదవులు పొందిన వారికి జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో గరిడేపల్లి మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్, నడిగూడెం ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు నూనె నాగన్న, గరిడేపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్, వాసవి క్లబ్ అధ్యక్షులు ఢిల్లీ సతీష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు రాము, తాటికొండ లక్ష్మణ్, ముచ్చర్ల గోపాలకృష్ణ, గోరంట్ల శ్రీనివాస్, పైడిమరి నరసింహారావు జిల్లా కార్యదర్శులు గెల్లి సతీష్ కుమార్, వీరమల్ల రమేష్, ఓరుగంటి వీరస్వామి, గోరంట్ల సురేష్, కార్యవర్గ సభ్యులు శ్రీరంగం ప్రసాద్, బూరుగు శంకర్, కందిబండ కృష్ణమూర్తి, వీర వెల్లి శ్రీనివాస్ తో పాటు స్థానిక ఆర్యవైశ్య సంఘం నాయకులు పోలిశెట్టి పెద్దబాబు, గందె శ్రీనివాస్, నేరేడుచర్ల ఆర్యవైశ్య సంఘం నాయకులు టిఎన్ స్వామి, గోళ్ల సుధాకర్, ఈగ శ్రీనివాస్, కొత్త వెంకటేశ్వర్లు, పి వి టి, రాచకొండ శ్రీనివాస్ రావు తో పాటు పలువురు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

## ...831 విద్యార్థుల గైర్హాజర్
## ...ఒక విద్యార్థి పై మాల్ ప్రాక్టీస్ కేసు

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎకనామిక్స్, ఫిజిక్స్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా జరిగింది. జిల్లాలో మొత్తం 20,110 మంది విద్యార్థులకు గాను 19,279 విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. మొత్తం 831 మంది విద్యార్థులు గైర్హాజ రయ్యారని తెలిపారు.మొత్తం 95.9 శాతం విద్యార్థులు పరీక్షలు రాయగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించామని తెలియజేశారు. డిచ్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చీటీలు రాస్తూ కాపీయింగ్ చేస్తున్న ఒక విద్యార్థి పై మాల్ ప్రాక్టీసు కేసు నమోదు చేశామని జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్ తెలిపారు.

జిల్లాలో మొత్తం 57 పరీక్ష కేంద్రాలకు గాను 54 పరీక్ష కేంద్రాలను తనిఖీలు చేశారు. , సిటింగ్ స్కాడ్ బృందాలు 8 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పెన్నుల పంపిణీ



అక్షర విజేత,చొప్పదండి:

చొప్పదండి మండలం లోని ఆర్నకొండ హై స్కూల్ లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడ్లు,పెన్నులు చొప్పదండి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు గడమల్ల గంగరం, జక్కుల అనిల్. మచ్చ రమేష్, ఇరుకుల్ల సంతోష్. మణిశంకర్ రెడ్డి, జనార్దన్. బండారి రమేష్.పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలం!!



అక్షర విజేత, శివంపేట.

శివంపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజా రమణ గౌడ్ అధ్యక్షతన పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ అసాధ్యమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా బారాస నాయకుల దిష్టిబొమ్మలను తగలబెట్టడం సమంజసం కాదు అని హెచ్చరించారు. అభివృద్ధి కార్యక్రమాలలో పోటీపడాలి కానీ దిష్టిబొమ్మలను తగలబెట్టడం బూతులు తిట్టడం తగదు అని కాంగ్రెస్ నాయకులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, నర్సాపూర్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి స్థానిక శివంపేట గ్రామ మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్తపేట యాద గౌడ్ గ్రామ అధ్యక్షులు ముదగల లక్ష్మీ నరసయ్య, మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీనాయకులు, తదితరులు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

# పలు కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసినశివంపేట్ మండల పిఎస్ఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి!!



అక్షర విజేత, శివంపేట.

శివంపేట్ మండల కేంద్రంలోని దంతాన్ పల్లి గ్రామానికి చెందిన కన్నారం బుచ్చయ్య కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న ప్రియతమ నాయకుడు ఆపద్బాంధవుడు శివంపేట్ మండల్ పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి వారి కుటుంబానికి తన సొంత డబ్బులు 5000 లు,అదే గ్రామానికి చెందిన గొల్ల బాలయ్య కుటుంబాన్ని పరామర్శించి 5000 లు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గొల్ల లింగం మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో మరణం

అక్షర విజేత, రాయికల్:



రాయికల్ పట్టణం కేశవనగర్ లోని పద్మశాలికులంకు చెందిన సిలివేరి కిరణ్ కుమార్ 54 సం:ల వయస్సు గల వ్యక్తి మద్యం తాగిన మత్తులో ప్రమాదవశాత్తు కాలుజారి మరుగుదొడ్డి గుంతలో (సెప్టిక్ ట్యాంక్)లో పడి మరణించాడు. మృతుడి భార్య సిలివేరి నిర్మల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని రాయికల్ ఎస్సై సుధీర్ రావు తెలిపారు.

# ఎంఎస్ఎంఈ ఇన్నోవేటివ్ స్కీమ్ కింద సిద్దిపేట లో నిర్వహించిన ఐపిఆర్ అవగాహన




అక్షర విజేత సిద్ధిపేట

ఎం ఎస్ ఎం ఈ మంత్రిత్వ శాఖ పరిధిలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ మైక్రో, స్మాల్, అండ్ మీడియం ఎంటర్ ప్రైజెస్,ఎన్ ఐ -ఎం ఎస్ ఎం, ఈ దాని మేధో సంపత్తి ఫెసిలి టేషన్ సెంటర్, ఐ పి ఎఫ్ సి, ద్వారా సిద్దిపేటలోని సెట్విన్ క్యాంపస్‌లో మేధో సంపత్తి హక్కుల, ఐ పీ ఆర్, అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని భారత ప్రభుత్వ అభివృద్ధి కమిషనర్, డి సి ఎం ఎస్ ఎం ఈ ,ఇన్నోవేటివ్ స్కీమ్ కింద స్పాన్సర్ చేసింది, దీనికి ఎంప్యానెల్డ్ ఐ పీ ఎఫ్ సి మార్కెటింగ్ భాగస్వామి అయిన శాస్త్రిత్ ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ మద్దతు ఉంది. ఈ కార్యక్రమంలో 70 మంది ఔత్సాహిక మరియు ఇప్పటికే ఉన్న వ్యవస్థాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు, మేధో సంపత్తి హక్కులు ఐ పి ఆర్ మరియు వ్యాపార వృద్ధి మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి రూపొందించిన వివిధ ప్రభుత్వ మద్దతు పథకాల ప్రాముఖ్యతపై వారికి అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఐ పి ఎఫ్ , అధిపతి మరియు ఎన్ ఐ - ఎమ్ ఎస్ ఎమ్ ఈ లో ఫ్యాకల్టీ సభ్యురాలు స్వప్న మాట్లాడుతు ట్రేడ్‌మార్క్‌లు, పేటెంట్లు, కాపీరైట్‌లు మరియు పారిశ్రామిక డిజైన్‌లపై దృష్టి సారించి మేధో సంపత్తి హక్కులపై వివరణాత్మక సెషన్ నిర్వహిస్తున్నాం.

వ్యాపార విజయం కోసం ఆవిష్కరణలను రక్షించడం మరియు,ఐ పి ఆర్,ని ఉపయోగించడం యొక్క ప్రాముఖ్యత ను ఆమె నొక్కి చెప్పారు. జి.సుదర్శన్,ఎంఎస్ఎం,ఈ పథకాల పై అంతర్దృష్టితో కూడిన సెషన్‌నునిర్వహించారు, వ్యవస్థాపకులకు మద్దతు ఇవ్వడానికి ఎం ఎస్ ఎం ఈ ఇన్నోవేటివ్ స్కీమ్ కింద అందుబాటులో ఉన్న వివిధ ఆర్థిక ప్రోత్సాహకాలు,నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు మరియు సబ్సిడీలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంటరాక్టివ్ చర్చలు మరియు ప్రశ్నోత్తరాల సెషన్ ఉన్నాయి, దీని ద్వారా పాల్గొనేవారు ఐ.వి.ఆర్ మరియు ప్రభుత్వ ప్రయోజనాల.



# పిల్లి గొన్నయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బీసీ రాష్ట్ర నాయకులు బండారి గంగాధర్!!



అక్షర విజేత, శివంపేట.

శివంపేటమండల కేంద్రంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన పిల్లి గోనయ్య మరణించిన విషయం తెలుసుకున్న బిసి రాష్ట్ర నాయకులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ పిల్లి గొన్నయ్య మృతదేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది అలాగే వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి అంత్యక్రియలకు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. అలాగే వారి కుటుంబానికి ఎలాంటి ఇబ్బందులు ఉన్న నాతోని సహాయ సహకారాలు అందిస్తానని చెప్పడం జరిగింది

ఈ కార్యక్రమంలో బండారి ముత్యాలు గుల్లయ్య గారి కిష్టయ్య పిల్లి చంద్రయ్య పిల్లి రామాంజనేయులు కానుకుంట బాలయ్య మాజీ విద్యా కమిటీ చైర్మన్ పిల్లి మధు పిల్లి నరసింహులు పిల్లి మధు గుర్రాల గణేష్ బి జి ఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు బండారి సాయి కిరణ్ పిల్లి శివకుమార్ పిల్లి చంద్రయ్య కానుకుంట నర్సింలు తదితరులు పెద్దలు పాల్గొన్నారు.

# గొల్ల కుర్మా యాదవ సంఘము ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడికి ఘన సన్మానం



అక్షర విజేత గజ్వేల్ :

గజ్వేల్ నియోజకవర్గం జగదేవపూర్ మండలంలోని తీగుల్ నర్సాపూర్ గ్రామంలోని కొండపోచమ్మ దేవాలయాన్ని దర్శించుకున్న సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్.అనంతరం జగదేపూర్ మండల బిజెపి అధ్యక్షులు దాసరి ఐలయ్య యాదవ్ మరియు గొల్ల కురుమ యాదవ సంఘం ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ని ఘనంగా సన్మానించారు. అనంతరం బైరి శంకర్ మాట్లాడుతూ రాబోవు స్థానిక ఎన్నికలలో బిజెపి విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం కుకునూర్ పల్లి మండల అధ్యక్షులు అనుముల. సంపత్ రెడ్డి, ములుగు మండల అధ్యక్షులు శ్రీను, జగదేవపూర్ మండల ప్రధాన కార్యదర్శి మేడ. అజిత్ రెడ్డి, బింగి భాస్కర్ మాజీ ఎంపీటీసీ, జంబుల.దశరెడ్డి, మండల కార్యదర్శి బత్తుల. వెంకటేష్, జగదేవపూర్ మండల సోషల్ మీడియా వట్టెల.శ్రీకాంత్, మహిళా మోర్చా వివిధ గ్రామాల గొల్ల, కురుమ కార్యకర్తలు మహిపాల్, బింగి శేఖర్, అనిల్, సత్యనారాయణ, మల్లేశం, భాను, వెంకటేష్, యాదగిరి,మల్లేశం కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# చిరు వ్యాపారులపై అర్థిక భారం

**తైబజారు ను వెంటనే రద్దు చేయాలని**
**జగిత్యాల జిల్లా కలెక్టర్ కు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖ**

అక్షర విజేత,రాయికల్:



చిరువ్యాపారులు కూరగాయలమ్మే రైతులు,తోపుడుబండ్ల పై వ్యాపారం చేసే రైతుకూలీలపై ఆర్థిక భారం పడకూడదని ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు.

రాయికల్ పట్టణ పురపాలక సంఘ చిరు వ్యాపారులు రైతులు, తోపుడు బండ్లపై వ్యాపారం చేసే చిరు వ్యాపారులపై ఆర్థిక భారం తగ్గించేందుకు తై బజార్ రద్దు చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు కరీంనగర్ పట్ట భద్రులఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి సోమవారం లేఖ రాశారు. కూరగాయలు, పండ్లు విక్రయించే రైతులు, తోపుడు బండ్ల చిరువ్యాపారులు ,పట్టణరోడ్ల ఇరువైపులా కూర్చుని అమ్మే వివిధ చిరు వ్యాపారాలపై తైబజార్ చిట్టి రుసుము వసూలుతో ఆర్థిక భారం పడకూడదని సంకల్పంతో మూడు దశాబ్దాల క్రితమే జగిత్యాల మున్సిపల్ పరిధిలో తై బజార్ చిట్టి పన్ను భారం లేకుండా వసూళ్ళు నిలిపివేశారని పంపిన లేఖలో తెలిపారు. తైబజార్ రద్దును కోరుతూ రాయికల్ మున్సిపల్ కమిషనర్ కు లేఖ ప్రతిని పంపినట్టు వివరించారు.గతంలో తైబజారు పన్ను వసూలు వల్ల మున్సిపాలిటీలకు ఆదాయ వనరుగా పరిగణించి స్థానిక చిరు వ్యాపారులు,తోపుడుబండ్ల వ్యాపారులు, కూరగాయలు పండ్లు అమ్మే రైతుల నుండి తైబజార్ రుసుము వసూలు చేస్తూ మునిసిపాలిటీలకు కొంత ఆదాయం సమకూర్చుకొనేది. ప్రస్తుతం మునిసిపాలిటీలకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక వనరులను సమకూర్చుటంతో పాటు ఇతర మార్గాల ద్వారా ఆదాయం పెరగడం వలన రాయికల్ మున్సిపల్ పరిధిలో తైబజార్ చిట్టి పన్ను వసూలు రద్దు చేసేందుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

# ఘనంగా శ్రీనివాస రెసిడెన్షియల్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

## ఆనాటి జ్ఞాపకాలు ఎప్పటికీ మధుర స్మృతులే

అక్షరవిజేత, పాపన్నపేట

25 ఏళ్ల తర్వాత బాల్య మిత్రులంతా ఒకచోట కలుసుకొని చెప్పుకోలేని మధుర అనుభవాలు స్మృతులను గుర్తు చేసుకున్నారు. శ్రీనివాస రెసిడెన్షియల్ హై స్కూల్ 1999-2000 సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం మెదక్ లోని హ్యాప్పి మూమెంట్ బాంకేట్ హాల్ లో అత్యంత ఘనంగా జరుపుకున్నారు. శ్రీనివాస రెసిడెన్షియల్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించి ఎక్కడెక్కడో వివిధ రంగాలలో స్థిర పడ్డ విద్యార్థిని, విద్యార్థులు కార్యక్రమానికి హాజరై చిన్న నాటి మధుర జ్ఞాపకాలు పంచుకున్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయి.తను చదువుకునే రోజుల్లో చేసే అల్లరి.. స్నేహితుల కోసం చేసే ఫైటింగ్ లు....వారితో కలిసి ఆడిన ఆటలు...చిలిపి చేష్టలు అవన్నీ ఓ మధుర క్షణాలు. ఉపాధ్యాయుల మార్గదర్శకం తమ జీవితాలను ఏ విధంగా తీర్చిదిద్దిందో వివరించారు. చదువు చెప్పిన గురువులను సత్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమలాంటి ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి, తీర్చిదిద్దిన గురువులను సన్మానించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లా సైన్సు అధికారి రాజిరెడ్డి, ఎస్ టి యూ జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్, అప్పటి శ్రీనివాస హై స్కూల్ ప్రిన్సిపాల్ జైగురు, నాగేందర్,సంతోష్,సుభాష్,

భిక్షపతి, తదితరులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానంలో గౌరవాన్ని పొందినప్పుడే ఉపాధ్యాయులకు పూర్తి గౌరవం లభిస్తుందని,విద్యార్థుల ఉన్నతిని తెలుపుతుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. గురువులు చూపించిన సన్మార్గంలో నడిచి ప్రస్తుతం ప్రతి విద్యార్థి వివిధ వృత్తుల్లో ప్రభుత్వ ఉద్యోగాల్లో కొనసాగుతూ, ఆనంద జీవితాన్ని గడుపుతున్నారని అన్నారు. పూర్వ విద్యార్థుల ప్రేమకు ఉపాధ్యాయులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.




# పదవతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడులు,పెన్నులు పంపిణీ



అక్షర విజేత నల్లబెల్లి

పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరకాల నియోజక వర్గం నడికూడ మండల కేంద్రంలోని నార్లపురం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు సమాచార హక్కు రక్షణ చట్టం పరకాల అధ్యక్షుడు నేరెళ్ళ అనిల్ గౌడ్ 10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ మరియు పెన్నులు,పెన్సిల్ అందజేశారు.అనంతరం అనిల్ గౌడ్ మాట్లాడుతూ మంచి మార్కులు సాధించి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని అన్నారు. నర్సంపేట ఆర్టీఐ ఉపాధ్యక్షుడు రొట్టె సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ తో చదివి మంచి మార్కులు సాధించి గురువులు,తల్లిదండ్రు లకు మంచి గుర్తింపు తీసుకురావాలని తెలియజేశారు.నర్సంపేట ఆర్టీఐ సభ్యులు అడ్డ సతీష్ విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పింది తుచ తప్పకుండా పాటించాలని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి భవిష్యత్ లో ఉపాధ్యాయులు గర్వించే స్థాయి లో వుండాలని కోరారు. నర్సంపేట ఆర్టీఐ ప్రధాన కార్యదర్శి వల్లే రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లి దండ్రుల , ఉపాధ్యాయులు ఆశయాలను ,నెరవేర్చాలని కోరారు. పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు సాయం చేసినందుకు సమాచార హక్కు రక్షణ చట్టం సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మా విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో నిలుస్తారని అన్నారు.

# భూపతి రెడ్డిని విమర్శించే స్థాయి దినేష్‌కు లేదు




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

## రూరల్ అభివృద్ధికి 300 కోట్ల నిధులు
## రూరల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డిని విమర్శించే స్థాయి దినేష్ కులచారికి లేదని,రాజకీయ గురువులు మాజీ మంత్రి మాండవ వెంకటేశ్వరరావు,మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ లను మోసం చేసిన వ్యక్తి దినేష్ కులచారి అని పిసిసి డేలిగేట్ శేఖర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి అన్నారు. రూరల్ క్యాంప్ కార్యాలయంలో పిసిసి డేలిగేట్ శేఖర్ గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,డిచ్ పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అమృత్ పూర్ గంగాధర్ లు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నో అవకతవకలు చేసిన దినేష్ ను రెండేళ్ల తరువాత రెన్యువల్ చేయకుండా బాజిరెడ్డి ఆపివేశారని గుర్తు చేశారు. రాజకీయ ఓనమాలు నేర్పిన మండవ వెంకటేశ్వరరావును, ఏఎంసీ పదవి కట్టబెట్టిన బాజిరెడ్డి గోవర్ధన్ లను మోసం చేశారని అన్నారు. రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాత్రం 20 ఏళ్లు ఉద్యమంలో పనిచేశారని అన్నారు. ఎమ్మెల్సీ పదవిని సైతం తునప్రయంగా వదలిపెట్టిన గొప్ప నాయకులు భూపతి రెడ్డి అన్నారు.ఉద్యమంలో ఆస్తులు అమ్ముకుని సేవ చేశారని అలాంటి గొప్ప ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటని అన్నారు. మాటలు సరిగా మాట్లాడడం నేర్చుకోవాలని హెచ్చరించారు. ప్రతి పక్షం లో ఉన్నపుడు విమర్శ చేయడం సహజమే కానీ దినేష్ భాష తీరు సరిగా లేదని అన్నారు. ఇటుక బట్టీల ఎమ్మెల్యే అని మాట్లాడటం సరి కాదని,మా ఎమ్మెల్యే అవినీతి కి ఆమడ దూరంలో ఉంటారని, అభివృద్ధి కి ముందు ఉంటారని అన్నారు. డాక్టర్ గా సంపాదించుకునే అవకాశం ఉన్న సమాజ సేవకోసం వృత్తిని పక్కకు పెట్టి సమాజ సేవ కోసం ప్రజా క్షేత్రంలోకి వచ్చిన గొప్ప నేత భూపతి రెడ్డి అన్నారు. బీజేపీ నాయకులు మాత్రం సమాజంలో మత కల్లోలాలు సృష్టించేలా చూస్తున్నారన్నారు. అన్ని కులాలు అన్ని మతాలను ఒకే విధంగా చూసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. బీజేపీ గెలిచిన పదేళ్లలో జిల్లాకు ఏమి చేశారాని ప్రశ్నించారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న బీజేపీ కి తగిన గుణపాఠం నేర్పాలని ప్రజలను కోరారు. ఈ విలేకరుల సమావేశంలో డిచ్ పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అమృత పూర్ గంగాధర్, డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి,డిచ్పల్లి మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి,ఇందల్వాయి మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్,భోజన్న,సాం సన్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రాజలింగం, ముల్లంగి గంగారెడ్డి, యువజన నాయకుడు ఏశాల మహేందర్,సంతోష్ రెడ్డి,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# 6వ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్ష



అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో ఆరవ రోజు కొనసాగుతున్న రిలే గ్రూప్ నిరాహార దీక్షలు గ్రూప్ 1,2,3 ఉద్యోగ నియామకాలు నోటిఫికేషన్లు రావాలంటే మరో 10 ఏళ్లు పడుతుందని అప్పటి వరకు మాదిగలు నష్టపోవాల్సి వస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాదిగలకు నష్టం చేస్తున్నారని ఆరోపించారు గ్రూప్ 1, నియామకాలు వర్గీకరణ అమలు జరుగుతే మాదిగ 50 నుంచి 60 ఉద్యోగాలు వస్తాయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మరొకసారి మంచి మనసుతో అర్థం చేసుకుని గ్రూపు1,2,3, నియమాకాలలో వర్గీకరణ అమలు చేసి మాదిగలకు రావలసిన ఉద్యోగాలు వచ్చేలా చూడాలని విజ్ఞప్తి ఇప్పటికే ప్రభుత్వం వర్గీకరణ లేకుండా డీఎస్సీ ఉపాధ్యాయుల నియామకా లో వర్గీకరణ అమలు లేకపోవడం వల్ల మాదిగలకు 11 వందల ఉద్యోగాలు రావాల్సి ఉండగా మాదిగలకు మాదిగ ఉపకులాలకు 300 నుంచి 400 వరకు మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి దాదాపు 700 ఉద్యోగాలు మాదిగలు నష్టపోయినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గట్ట గళ్ళ ప్రశాంత్ మాదిగ ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండల ఇన్చార్జి బక్కని రవి మాదిగ ఎమ్మార్పీఎస్ మహేశ్వర్ మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ ఎమ్ ఎస్ వి మహేశ్వరి మండల అధ్యక్షులు ఎర్ర కృష్ణ మాదిగ మండల ప్రధాన కార్యదర్శి నడికుడా అర్జున్ మాది మాజీ మండల అధ్యక్షులు తొండ జంగన్న మాదిగ పిల్ల శేఖర్ మాదిగ కుడుపు రాములు మాదిగ ఆదిరాల స్వామి మాదిగ వడ్డేమోని దాసు మాదిగ ఆశపల్లి శంకరయ్య మాదిగ తిరుమలి కృష్ణ మాదిగ ఎర్ర శేఖర్ మాదిగ కొండని మహేందర్ మాది గ యాచారం నరసింహ మాదిగ వడ్డేమాన్ ప్రదీప్ చంద్ర మాదిగ తదితరులు పాల్గొన్నారు,

# మైనార్టీల అస్తిత్వాన్ని దెబ్బతీస్తే బిజెపికి బుద్ధి చెప్తాం



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

భారతదేశంలో మైనార్టీల అస్తిత్వాన్ని కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ దెబ్బతీసే ప్రయత్నం చేస్తుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు,మైనార్టీ కాంగ్రెస్ నాయకుడు నజీబ్ అలీ ఆరోపించారు. సోమవారం నగరంలోని ధర్నా చౌక్ లో ముస్లిం పర్సనల్ లా కమిటీ ఆధ్వర్యంలో వక్ఫ్ బోర్డు సవరణలపై కేంద్ర ప్రభుత్వం తీరును నిరసిస్తూ ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వం గల దేశం అని,ఇక్కడ వివిధ మతాల, కులాల, సంస్కృతి సంగమం ఉందన్నారు. బిజెపి పార్టీ కేంద్రంలో విభజించు పాలించు అనే ధోరణిలో ప్రజలను విడదీస్తుందన్నారు. ప్రత్యేకించి ముస్లింలను శత్రువులుగా చూస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశ ముస్లిం పర్సనల్ లా కమిటీ పిలుపుమేరకు సోమవారం నిజామాబాద్ గల్లి నుంచి ఢిల్లీ వరకు నిరసనలు,ధర్నాల వంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒకవేళ వక్ఫ్ బోర్డ్ సవరణ ఆపకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు ఫయాజుద్దీన్,ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ షాబాజ్,మాజీ కార్పొరేటర్ మునవర్ అలీ,నాయకులు సోహెల్ చౌస్,ఉమర్ ఫరూక్,షకీలా అహ్మద్,ముస్తాక్ అహ్మద్,రెహమాన్,షాదుల్లా,హుస్సేన్,మన్సూర్ అలీ తోపాటు వివిధ మైనార్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.




# స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

అక్షర విజేత గరిడేపల్లి

కలిసి చదువుకున్న తోటి విద్యార్థికి చిన్ననాటి స్నేహితులు చేయూత వారంతా చిన్నప్పటి నుంచి పదవ తరగతి వరకు కలిసి చదువుకున్నవారు. అలాంటి వారిలో ఒక విద్యార్థిని అయిన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పాత అప్పన్న పేట గ్రామానికి చెందిన రెడపంగు స్వప్న భర్త అయినా మధు అనుకోకుండా చనిపోవడంతో చలించి పోయిన ఆమె తోటి విద్యార్థులు అనగా 2005-2006 పదవ తరగతికి చెందిన విద్యార్థులు ముందుకొచ్చి ఆర్థిక సహాయంగా 21000/ రూపాయలు అందించడం జరిగింది.



# సురవరం పేరు ఉస్మానియా యూనివర్సిటీకి పెట్టాలి

**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి



తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరు తొలగించి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ పేరు మార్పు నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకస్తున్నాం అన్నారు. ఇది తెలుగు ప్రజల మనోభావాలను దెబ్బతీసే ఒక అవివేకపు చర్య అని తెలుగు యూనివర్సిటీ అంటేనే గుర్తుకు వచ్చేది పొట్టిశ్రీరాములు అన్నారు. యూనివర్సిటీ పేరు మార్పును రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలనీ సూచించారు. పొట్టి శ్రీరాములు త్యాగం మర్చిపోలేని చరిత్ర అన్నారు. పొట్టి శ్రీరాములు కేవలం ఒక ప్రాంతానికే పరిమితం కాదని,దేశం గర్వించే మహనీయులలో ఒకరని స్వాతంత్ర పోరాటంలో గాంధీ తో కలిసి పనిచేసి,ఖాదీ ఉద్యమం,ఉప్పు సత్యాగ్రహం,క్విట్ ఇండియా ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారన్నారు. అహింసా మార్గం,పట్టుదల,ధైర్యం దేశానికి మార్గదర్శిగా నిలిచాయన్నారు. పొట్టి శ్రీరాములు దళితుల హక్కుల కోసం నిరాహార దీక్ష చేశారని తెలిపారు. పొట్టి శ్రీరాములు కేవలం భాషాపరమైన ఉద్యమం కోసం మాత్రమే కాకుండా,దళితులహక్కుల కోసం అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులని,దళితులను గుడులలోకి ప్రవేశింపచేయాలనీ నిరాహార దీక్ష చేసి మద్రాసు ప్రభుత్వం చేత హరిజనోద్ధరణ శాసనాలను ఆమోదింపజేసిన మహనీయులు పొట్టి శ్రీరాములు అన్నారు. సురవరం ప్రతాప్ రెడ్డి గొప్ప సంస్కృతి శాస్త్రవేత్త,సమాజ సేవకులు. వారిని గౌరవించడాన్ని పూర్తిగా స్వాగతిస్తున్నాం అన్నారు. సురవరం ప్రతాపరెడ్డి పత్రిక సంపాదకులుగా,పరిశోధకులుగా,పండితులుగా,రచయిత గా,క్రియాశీలక ఉద్యమకారునిగా నిజాం నిరంకుశ పాలనలో తెలుగు వారిపై జరుగుతున్నా అఘాత్యాలను,అవమానాలకు వ్యతిరేకంగా తన కలం తో ప్రజలను చైతన్యం చేసిన మహనీయులు సురవరం ప్రతాపరెడ్డి అన్నారు. అలాంటి మహనీయుని పేరు చిరస్థాయి గా తెలంగాణ బిడ్డల గుండెల్లో నిలవాలంటే ప్రతేక తెలంగాణ ఉద్యమానికి ప్రాణం పోసిన ఉస్మానియా యూనివర్సిటీ కి అతని పేరు పెట్టాలని డిమాండ్ చేసారు.

# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

**ముస్లిం సోదరులకు ఇఫ్తార్ ఏర్పాటుచేసిన శ్రీ బాలాజీ హాస్పిటల్ యాజమాన్యం**
**ఇఫ్తార్ కు ముస్లిం సోదరులకు స్వాగతం పలికిన డాక్టర్ సందీప్**
**ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు**
**స్వయంగా భోజనం వడ్డించిన డాక్టర్ సందీప్**




అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మతసామరస్యానికి ప్రతీక అని వికారాబాద్ జిల్లా కేంద్రంలోని చిన్న పిల్లల వైద్య నిపుణులు శ్రీ బాలాజీ ఆస్పటల్ డాక్టర్ సందీప్ అన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం సాయంత్రం ముస్లిం సోదరుల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు ఏర్పాటు చేశాడు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు కాలనీవాసులు పెద్ద ఎత్తున తరలివచ్చి డాక్టర్ సందీప్ ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఇఫ్తార్ విందు కోసం వచ్చే ముస్లిం సోదరులకు ఆయన ఘన స్వాగతం పలికారు. ముందుగా మసీదులో ఉపవాస దీక్ష విరమణ ప్రార్థనలో ఆయన పాల్గొన్నారు. ఇఫ్తార్ కావలసిన వంట సామాగ్రిని డాక్టర్ సందీప్ చేతుల మీదగా నిర్వాహకులకు అందించారు. అనంతరం బాలాజీ ఆస్పటల్ ఎదురుగా ఉన్న పార్కింగ్ ప్లేస్ లో రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశాడు. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముస్లిం మత పెద్దలు ముస్లిం సోదరులు హాజరయ్యారు. ముందుగా ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేసి ఆ తర్వాత ఫలహారాలు అందజేసి ఉపవాస దీక్షలు విరమింప చేశారు. ఇఫ్తార్ విందు సందర్భంగా డాక్టర్ సందీప్ మాట్లాడుతూ అల్లా ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. కఠినమైన ఉపవాస దీక్షల ద్వారా క్రమశిక్షణ ఏర్పడుతుందన్నారు. సర్వమత సారం ఒక్కటేనని, మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రంజాన్ మాస ఉపవాస దీక్షలు విడిచే ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



# తల్లిదండ్రులు పిల్లలకు ప్రథమ గురువులు



అక్షర విజేత రాయికల్

విద్యార్థులకు వారి తల్లిదండ్రులే మొదటి గురువులని అల్లిపూర్ జడ్పీ ఎస్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తెలిపారు.రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2024 25 విద్యా సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠశాలలో వారి తల్లిదండ్రుల ఆశీర్వాద తీసుకునే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, విద్యార్థులచే మాతృదేవోభవ మాతృదేవోభవ ఆచార్య దేవోభవ శ్లోకాన్ని పఠింపచేస్తూ, తల్లిదండ్రులకు పాదాభివందనం చేయించారు. ఉపాధ్యాయులు అందించిన విద్యను పదవ తరగతి విద్యార్థులు ఉన్నతంగా విద్యాభ్యాసం పూర్తి చేసుకుని పరీక్షలకు హాజరవుతూ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి గ్రామ పాఠశాలకు గ్రామానికి మంచిఖ్యాతినితీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం 21 మార్చి 2025 న వార్షిక పరీక్షలు వ్రాసేందుకు హాల్ టికెట్లు పంపిణీ చేశారు. తదుపరి పాఠశాల మధ్యాహ్న భోజన కార్మికులకు అటెండర్ కు పదవ తరగతి విద్యార్థులు ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో 10వ తరగతి 71 మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్, రవికుమార్,రాజేందర్,ప్రతిలాల్ వసంతరావు ,రజిత, లక్ష్మీ,రాజశేఖర్ ఆనంద్,బాలమురళి, మహేష్, జీవన్ రెడ్డి, శంకరయ్య, కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ది మాదిగల వ్యతిరేక పాలన



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చెయ్యకుండా ఉద్యోగ నియామకాలు చేపడుతున్న రాష్ట్ర ప్రభుత్వం యొక్క తీరును నిరసిస్తూ జరుగుతున్న నిరసన దీక్షలు సోమవారం ఆరవ రోజుకు చేరుకున్నాయని ఎమ్మార్పీఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ తెలిపారు. ఈ దీక్షకు జామతే ఇస్లాం, ఎంబిటీ ముస్లిం సంఘాలు సంఘీభావం తెలిపి దీక్షలో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా కనక ప్రమోద్ మాదిగ మాట్లాడుతూ " తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం పీఠం ఎక్కిందే మాదిగలను మోసం చెయ్యడానికి అన్నట్లు ఉందన్నారు. ఎందుకంటే ఆగస్టు 1న సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ఒకవైపు స్వాగతిస్తునే ఇంకో వైపు డీఎస్సీ ఫలితాలు విడుదల చెయ్యడం జరిగిందని తెలిపారు. డా. షమిం అక్తర్ ని ఏకసభ్య కమిషన్ ఛైర్మన్ గా నియమించి, రిపోర్ట్ తీసుకొని అది శాస్త్రీయంగా లేదని మంద కృష్ణ మాదిగ నుంచి వినతి వస్తె మళ్ళీ ఒక నెల రోజులు గడువు పెంచి మళ్ళీ అదే రిపోర్ట్ ను యధాతథంగా పెట్టడం అంటే మాదిగలను మోసం చెయ్యడమే అవుతుందని తెలిపారు. ఆ తర్వాత బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలలో మార్చ్ 12 నాడు వర్గీకరణ చట్టం తీసుకొస్తామని చెప్పడం జరిగిందని అన్నారు. ఆ తర్వాత మాల సంఘాలు ఢిల్లీ వెళ్లి ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ని, ఆర్పీఐ అధ్యక్షులు, ఎంపీ రాందాస్ హతవలెని కలిసి వర్గీకరణ చట్టాన్ని తెవొద్దు అని చెప్పడంతో అలాగే సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి డా. షమిం అక్తర్ రిపోర్టును రద్దు చెయ్యాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. అందుకే మార్చ్ 12 నాడు రావాల్సిన బిల్లు మార్చ్ 17 కు జరిగిందన్నారు. మార్చ్ 18 నాడు బిల్లు పెడుతామని కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. ఇలా ప్రతి సారి మాదిగ సమాజాన్ని మోసం చేస్తే మాదిగలు ప్రభుత్వానికి దూరం అవుతారని హెచ్చరించారు. ఇందులో కొంత మంది మాదిగ జాతి ద్రోహులు చేరి మాదిగ జాతిని అయోమయానికి గురి చేస్తున్నారన్నారు. ఈ దీక్షలో ఎంఆర్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రొడ్డ ప్రవీణ్ మాదిగ, ఎంఎంఎస్ జాతీయ నాయకురాలు యమున, సత్తెక్క, ఎంఎంఎస్ జిల్లా నాయకురాలు స్వప్న మాదిగ, ఎంఆర్పీఎస్ టౌన్ అధ్యక్షులు మహేష్ మాదిగ, ఎంఆర్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు శేఖర్ మాదిగ, విక్రమ్ మాదిగ, వినీత్ మాదిగ, జమాతే ఇస్లాం నాయకులు హుస్సేన్, మాజీ కార్పొరేటర్ ఎంఏ ముకీత్, ఎంబీటి జిల్లా సెక్రటరీ షేక్ అమ్జిద్, సామాజిక కార్యకర్త వసి అహ్మద్, జహీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# సంతానం లేనివారు బాధపడాల్సిన అవసరం లేదు.. అందుబాటులో ఐవీఎఫ్.. లాప్రోస్కోపిక్ అండ్ ఇన్ ఫెర్టిలిటీ సేవలు..! డాక్టర్ ఏ.స్వప్న..

అక్షరవిజేత,జనగామ:



సంతానలేమితో బాధపడుతున్న వారు ఇక బాధపడాల్సిన అవసరం లేదు.. ఇక నుంచి లోటస్ ఆస్పత్రిలో ఐవీఎఫ్ సేవలు అందించనున్నారు అనిడాక్టర్ కాత్య అన్నారు.గతంలో ఈ ఐవీఎఫ్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని నూతన టెక్నాలజీ అందుబాటులోకి రాలేదు. అందువలన ప్రజలకు అత్యధిక వసతులు కల్పించాలన్న ఉద్దేశంతో లాప్రోస్కోపిక్ అండ్ ఇన్ ఫెర్టిలిటీ సెంటర్ ను లోటస్ హాస్పిటల్ నందు ఏర్పాటు చేసి అందుబాటులోకి తీసుకొచ్చాం అని అన్నారు.డాక్టర్ సప్న సెంటర్‌ను ఉద్ధేశించి మాట్లాడుతూ జనగామ జిల్లా మహిళలకు సంతానం లేదు అనే బాధ లేకుండా తల్లి ప్రేమను అందించాలని ఉద్దేశంతో మేము ముందు అడుగు వేశామని అందరికీ అందుబాటులో ఉంటుందని ప్రజలు దీనిని ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లింగమూర్తి, రజని తదితరులు డాక్టర్లు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్యం- రోడ్డు ప్రమాదంలో యువకుడి బలి

**ఏదురేదురుగా వస్తున్న రొండు**
**ద్విచక్ర వాహనాలు డీకొని యువకుడు మృతి**
**నిన్న రాత్రి 7.00 గంటలకు తుమ్మలూరు గేట్ నుండి**
**తుమ్మలూరు గ్రామానికి వచ్చే దారిలో ఈ ప్రమాదం చోటు చేసుకొంది**

అక్షర విజేత మహేశ్వరం



మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన శివ కుమార్, పల్సర్ బైక్ పైన మహేశ్వరం నుండి తన గ్రామం గుమ్మ డవెల్లి వైపు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న మరో బైక్ ని డీకొని ప్రమాదానికి గురయ్యాడు.ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయాపడ్డ గుమ్మడవెల్లికి చెందిన ఉండేల. శివకుమార్ (చింటు) హైదరాబాద్ లోని నీలాద్రి హాస్పిట ల్ లో చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం మరణిం చటం జరిగింది.శివకుమార్,తండ్రి కిష్టయ్య, వృత్తి: డ్రైవింగ్..

**వయస్సు: 23 సంవత్సరాలు..**

గ్రామం: గుమ్మడవెలి మరో బైక్ పైన పయనిస్తున్న మహేశ్వరం గ్రామానికి చెందిన మరో ఇద్దరికి రెవెల్లే.యాదగిరి రాయుడు మరియు సురేష్ లకి హాస్పిటల్స్ లో చికిత్స కొనసాగుతుంది. తుమ్మలూరు రోడ్డు పనులు ప్రారంభమయి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా అసంపూర్ణంగానే ఉంది.అవసరానికి మించి రోడ్డు ఎత్తుగా పెంచటం వలన అలాగే రోడ్డు ఎత్తుకి సంబంధించి ఎలాంటి ప్రమాదం హెచ్చరికలు పెట్టకుండా అధికారులు నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నారు.గత కొన్ని రోజులుగా ఈ రోడ్డు పైన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇదే విషయం గురించి తుమ్మలూరు గ్రామ యువకులు సంబంధిత అధికారులని కలిసినప్పుడు రోడ్డు ఎత్తున్ని తగ్గించటం కుదరదు కానీ రోడ్డుకి ఇరువైపులా సేఫ్టీ గార్డ్స్ పెడుతామని, ప్రయాణికులు గుర్తి పట్టేలా రేడియం స్టికర్స్ వేయిస్తామని, ప్రమాదం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. లి రాత్రి సమయాలలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. చీకటి ఎక్కువగా ఉందటం రోడ్డుని అంచనా వేయకపోవడంతో రోడ్డు పైన వెళ్తున్న చాలా మంది ప్రయాణికులు ప్రమాదాలకి గురౌతున్నారు. దీని నీవరించారానికి రోడ్డుకు ఆల్రెడీ ఉన్న లైట్స్ ని రిపేర్ చేసి అన్ని స్థంబాలకి లైట్స్ వెలిగేలా చూడాలని గతంలోనే అధికారులని కొరమని,లి అలాగే రోడ్డు కి ఇరు వైపులా చెట్లని నాటాలని కోరడం జరిగిందని,కానీ అధికారులు నుండి కానీ కాంట్రాక్టర్ నుండి కానీ ఎలాంటి స్పందనా లేదన్నారుతుమ్మలూరు గ్రామ యువత ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ లో జరిగే ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ మరియు డిఆర్ఓ సంగీత,దృష్టికి ఈ రోడ్డు సమస్యని తీసుకెళ్లటం జరిగిందన్నారు. అడిషనల్ కలెక్టర్, స్పందిస్తూ సంబందిత అధికారులతో మాట్లాడి ఈ రోడ్డు సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వటం జరిగిందన్నారు.

# రంగారెడ్డి జిల్లా రైతుల త్యాగమే పరిశ్రమలు రాక

**నూతన వ్యవసాయ పద్దతులను కర్షకలోకానికి పరిచయం చేయాలి**
**ఒకేదఫాలో రూ.2లక్షల రుణమాఫీపై బిఆర్ఎస్ బీజేపీ దుష్ప్రచారం**
**వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ**
**ప్రమాణస్వీకారంలో లిమంత్రి శ్రీధర్ బాబు**
**మార్కెట్ కమిటీలో అన్ని కులాలకు ప్రాధాన్యం ఇచ్చాం కాంగ్రెస్ నేత కేఎల్ఆర్**



అక్షర విజేత మహేశ్వరం

రైతులకు ఒకేదఫాలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి,దేనని రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి, ఐటీ శాఖామాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.ఇవాళ మహేశ్వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గ ప్రమాణస్వీకారంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... బీఆర్ఎస్, బీజేపీ సోషల్ మీడియా దుష్ప్రచారంపై తీవ్రంగా మండిపడ్డారు.ఏక కాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తే కళ్లులేని కబోదిల్లా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.వ్యవసాయం ఆధారిత కొత్త పరిశ్రమలకు సీఎం రేవంత్ రెడ్డి, ప్రాధాన్యం ఇస్తున్నారని మంత్రి చెప్పారు.కొత్త పరిశ్రమలకు రంగారెడ్డి జిల్లా అన్నదాతల భూముల త్యాగమే ఇక్కడి అభివృద్ధికి నిదర్శనమన్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, మాట్లాడుతూ.... వ్యవసాయ మార్కెట్ కమిటీలో అన్ని వర్గాలకు, కులాలకు ప్రాధాన్యం ఇచ్చామన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అధిక ప్రాధాన్యం ఇచ్చామని కేఎల్ఆర్ చెప్పారు.రంగారెడ్డి జిల్లా రైతుల త్యాగమే నేటి యువతకు కొత్త ఉద్యోగ అవకాశాలు అన్నారు. కొత్తకమిటీ కర్షకలోకానికి మంచి చేయాలని, అవగాహన పెంచాలని రైతుబిడ్డ లక్ష్మారెడ్డి చెప్పారు.అంతకు ముందు తుక్కుగూడలో మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ కు ఘన స్వాగతం లభించింది.మహేశ్వరం పట్టణంలో స్వాగతతోరణం, కాంగ్రెస్ జెండాలు, వాహనశ్రేణితో భారీ స్వాగతం పలికారు.

